LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 356, | పేజీలు -12 | గురువారం - 30 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

బీహార్ ముఖ్యమంత్రి పదవి.. కీలక వ్యాఖ్యలు చేసిన అమిత్ షా




నితీశ్ బీహార్ సీఎంగా, కేంద్రంలో మోదీ ప్రధానిగా ఉంటారన్న అమిత్ షా

మరోవైపు, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన మహాఘట్‌బంధన్

## మోదీపై ప్రశంసలు..

## వాణిజ్య ఒప్పందంపై శుభవార్త చెప్పిన ట్రంప్

త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం




ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

నెలల తరబడి చర్చలకు తెరపడనున్న వైనం

ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించిన ట్రంప్

భారత్-పాక్ కాల్పుల విరమణ తానే చేయించానన్న ట్రంప్

## పోలీస్ ఆపరేషన్‌లో 64 మంది మృతి




రియోలో రక్తపాతం..

బ్రెజిల్‌లో డ్రగ్స్ ముఠాపై పోలీసుల భారీ దాడి

ఆపరేషన్‌లో 60 మంది స్మగ్లర్లు, నలుగురు పోలీసుల మృతి

రియో డి జెనీరోలో 2,500 మంది పోలీసులు, సైనికులతో గాలింపు



## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం..

### రాష్ట్రానికి ఆరెంజ్ అలర్ట్ జారీ

- మొంథా తుపాను ప్రభావంతో ఉదయం నుంచి కురుస్తున్న వాన
- రాష్ట్రవ్యాప్తంగా కుండపోత తప్పదని ఐఎండీ హెచ్చరిక
- తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- పలు జిల్లాల్లో 180 మి.మీ. వరకు వర్షపాతం నమోదు కావచ్చని అంచనా
- నగరంలో రోజంతా అడపాదడపా వర్షాలు కురిసే అవకాశం

2లో

# ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలి

- ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలి
- వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి




హైదరాబాద్: మొంథా తుపాను తీవ్ర వాయు గుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నందున.. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మిగతా..2లో

## సజ్జనార్ కీలక సూచన

## డీప్‌ఫేక్ మోసాలకు 'సేఫ్ వర్డ్'..

డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

గొంతు, ముఖం మార్చి డబ్బులు డిమాండ్ చేస్తున్న కేటుగాళ్లు

కుటుంబ సభ్యులతో 'సేఫ్ వర్డ్' ఏర్పాటు చేసుకోవాలని సూచన

సందేహాస్పద కాల్స్ వస్తే రహస్య పదం అడగాలని వెల్లడి

మోసాలు గుర్తిస్తే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి



హైదరాబాద్: టెక్నాలజీ సాయంతో విస్తరిస్తున్న డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి మనకు తెలిసిన వారి ముఖం, గొంతును సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు 'సేఫ్ వర్డ్' (రహస్య పదం) ఒకటే సురక్షితమైన మార్గమని ఆయన సూచించారు. మిగతా..2లో




### తెలంగాణ కేబినెట్‌లోకి

## అజారుద్దీన్

## రేపు తెలంగాణ కేబినెట్ విస్తరణ

- రాజభవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం
- మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం
- మాజీ క్రికెటర్, టీమిండియా మాజీ కెప్టెన్ అయిన ముహమ్మద్ అజహరుద్దీన్.. 2009 ఫిబ్రవరి 19వ కాంగ్రెస్ పార్టీలో చేరారు

### తుపాను బాధితులకు ఆర్థికసాయం

## ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం

పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం

ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000

ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత

విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ

గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా తుపాను




అమరావతి: మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మిగతా..2లో

# మొంథా తుపాను ఏపీలో బీభత్సం..!

- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసమైనట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు




వివరాలు 2లో..

అమరావతి: మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా



స్తంభించిపోయింది. భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.




## విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

- 'మొంథా' తుపానుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు
- ప్రభావిత జిల్లాల కలెక్టర్ల నుంచి వివరాల సేకరణ
- పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి వసతి, ఆహారం కొనసాగించాలని సూచన
- నదుల ఉద్ధృతిపై ప్రజలను అప్రమత్తం చేయాలి
- వర్షాల తర్వాత పారిశుద్ధ్యం, తాగునీటిపై దృష్టి పెట్టాలి

2లో

# రఫేల్‌పై 'శివాంగీ'నాదం..

- రాష్ట్రపతితో ఉన్న ఈ పైలట్ ఎవరో తెలుసా?
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది



ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగి సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. ఇంతకీ ఎవరీ 'రఫేల్ రాణి'..? పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని మిగతా..2లో

## మొంథా తుపాన్ అనంతర చర్యలు వేగవంతం చేయండి

మొంథా తుపాన్‌పై అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- బాధితులకు వెంటనే నిత్యావసరాలు అందించాలని ఆదేశం
- నష్టం అంచనాలను త్వరగా సిద్ధం చేయాలని సూచన
- టీమ్‌వర్క్‌తో నష్ట నివారణ సాధ్యమైందన్న ముఖ్యమంత్రి
- సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు వేగంగా పనిచేయాలని పిలుపు
- తుపాన్ కారణంగా ఇద్దరు మృతి చెందినట్లు వెల్లడి



అమరావతి: మొంథా తుపాన్ అనంతర సహాయక, పునరుద్ధరణ చర్యలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, మంత్రులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా..2లో

## విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

అమరావతి: మొంథా తుపాను ఏపీని వణికిస్తోంది. తుపాను తీరం దాటినప్పటికీ, దాని ప్రభావంతో పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను పరిస్థితులపై పవన్ తన కార్యాలయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పేషీ అధికారులు మాట్లాడారు. ఈదురు గాలులు, కుండపోత వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనేక ప్రాంతాల్లో చెట్లు కూలిపోయి విద్యుత్ తీగలపై పడటం, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలను సురక్షిత ప్రాంతాల్లోనే ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారిని ఈ రోజు కూడా అక్కడే ఉంచి, వారికి ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నదితో పాటు పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ఆయా ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని పవన్ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతుల్ని, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మొంథా తుపాను ఏపీలో బీభత్సం..!

మొదటి పేజి తరువాయి

పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

జిల్లాల్లో తీవ్ర నష్టం

ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. బాపట్ల జిల్లాలో ఓ పుణ్యక్షేత్రం వద్ద వరద నీటిలో చిక్కుకున్న 20 మందిని పోలీసులు సురక్షితంగా కాపాడారు.

పల్నాడు జిల్లా తిమ్మాపురం వద్ద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి పైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లలోకి వరద నీరు చేరడంతో, అక్కడ పనిచేస్తున్న 200 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. నంద్యాల జిల్లాలో కుందూ నది, మద్దిలేరు, చామ కాల్వ వాగులు పొంగిపొర్లుతున్నాయి.

ప్రభుత్వ సహాయక చర్యలు, సీఎం పర్యటన

ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లాలో ఓడలరేవులో పర్యటించి, తుపాను నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అంతకుముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసించారు. మరో రెండు రోజులు ఇదే స్ఫూర్తితో పనిచేస్తే నష్టాన్ని తగ్గించగలమని పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్ఠంగా రూ.3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## రఫేల్‌పై 'శివాంగీ'నాదం..

మొదటి పేజి తరువాయి

ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు వల్లెవేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగి సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగి మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు.

వారణాసి నుంచి 'గోల్డెన్' గర్ల్..

సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారామె. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ ఎత్తైన ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దళ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దళ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగి.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ పైలట్‌గా నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు.

రఫేల్ రాణిగా..

2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ఫైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో మహిళా పైలట్‌గా ఘనత సాధించారు. ఈ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్

హైదరాబాద్: రేపు తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం మూడు మంత్రి పదవులు ఖాళీ ఉండగా.. రేపు (అక్టోబర్ 31, శుక్రవారం) కేబినెట్‌లోకి అజారుద్దీన్ చేరనున్నారు. రాజ్‌భవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితం రేవంత్‌రెడ్డి.. ముగ్గురిని మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల ప్రభుత్వం.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రతిపాదన పంపించింది. మంగళవారం (అక్టోబర్ 28) సాయంత్రం సీఎం రేవంత్‌ను అజారుద్దీన్ కలిశారు. అజారుద్దీన్ రాకతో కేబినెట్‌లో ఇంకా రెండు మంత్రి పదవులు భర్తీకి ఉన్నాయి. మాజీ క్రికెటర్, టీమిండియా మాజీ కెప్టెన్ అయిన మహమ్మద్ అజారుద్దీన్.. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మొరాదాబాద్ (ఉత్తరప్రదేశ్) లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత 2014లో టోంక్ (రాజస్థాన్) నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తెలంగాణకు తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందించారు. 2023లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు.

## సజ్జనార్ కీలక సూచన డీప్‌ఫేక్ మోసాలకు 'సేఫ్ వర్డ్'..

మొదటి పేజి తరువాయి

మోసం చేసే విధానం ఇదే

సైబర్ నేరగాళ్లు మన కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల ముఖం, గొంతును ఏఐ టెక్నాలజీతో క్లోన్ చేస్తున్నారు. ఆ తర్వాత మనకు వీడియో లేదా ఆడియో కాల్ చేసి, తాము ఏదో అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్నామని నమ్మించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అచ్చం మనకు తెలిసిన వారిలాగే మాట్లాడటంతో చాలామంది సులభంగా మోసపోతున్నారు. ఈ తరహా మోసాలు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని, ఈ ఏడాది చివరి నాటికి వీటి వల్ల సుమారు రూ.70,000 కోట్ల నష్టం వాటిల్లవచ్చని 'పై-ల్యాబ్స్' నివేదిక అంచనా వేసినట్లు సజ్జనార్ పేర్కొన్నారు.

'సేఫ్ వర్డ్' ఎలా పనిచేస్తుంది?

ఈ డీప్‌ఫేక్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు ముందుగానే ఒక 'సేఫ్ వర్డ్' లేదా రహస్య కోడ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పుడైనా మీకు తెలిసిన వారి నంబర్ నుంచి గానీ, కొత్త నంబర్ నుంచి గానీ కాల్ వచ్చి డబ్బు అడిగితే, ముందుగా ఆ సేఫ్ వర్డ్‌ను చెప్పమని అడగాలి. వారు సరైన పదం చెప్పలేకపోతే అది మోసపూరిత కాల్ అని గుర్తించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ వాస్తవాలు నిర్ధారించుకోకుండా డబ్బు పంపవద్దని ఆయన స్పష్టం చేశారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, కేవలం రూపం, స్వరం చూసి మోసపోవద్దని సజ్జనార్ హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి డీప్‌ఫేక్ కాల్స్ చేసి డబ్బులు అడిగితే, వెంటనే మోసమని గ్రహించి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

## 'కోట్లు కుమ్మరించారు.. ఢిల్లీలో వర్షం కురవలేదు'

ఢిల్లీ: ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్‌కు బ్రేక్ పడింది. కాలుష్య రాజధానిగా మారిన ఢిల్లీలో వాయు కాలుష్య భూతాన్ని తరిమికొట్టాలని రేఖా గుప్తా సారథ్యంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ఫెయిల్ అయ్యింది. మేఘాలను చల్లబరిచి వర్షింపజేసే రసాయనాలను చల్లే విమానాలను రంగంలోకి దింపింది. ఐఐటీ –కాన్పూర్ సహకారం, సమన్వయంతో నిన్న (అక్టోబర్ 28, మంగళవారం)రాజధానిలో మేఘావృత గగనతలంలో మేఘమథన క్రతువుకు శ్రీకారం చుట్టింది. మరికొన్ని రోజుల పాటు ఈ విమానాలు రసాయనాలను వెదజల్లే ప్రక్రియ కొనసాగుతుందని కూడా ప్రభుత్వం వెల్లడించింది. అయితే, మేఘాల్లో తగినంత తేమ లేకపోవడంతో వర్షం కురవలేదు. దీంతో ఈ ప్రక్రియను రాష్ట ప్రభుత్వం నిలిపివేసింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది. వర్షించని మేఘాల నుంచి చినుకులు కురిసేలా చేసే ఈ ప్రక్రియను సాధారణంగా క్లౌడ్ – సీడింగ్ అంటారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.3.21 కోట్లు కేటాయించింది. అయితే, ఇది వాయు కాలుష్యానికి తాత్కాలిక ఉపశమనంగా పనిచేస్తుందని, ఖరీదైన ఈ ప్రక్రియను శాశ్వత పరిష్కారంగా భావించకూడదని పలువురు పర్యావరణవేత్తలు అంటున్నారు. ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మణీంద్ర అగర్వాల్ ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ద్వారా కృత్రిమ వర్షం రాలేదు కానీ భవిష్యత్తు ప్రయత్నాలకు ముఖ్యమైన సమాచారం లభించిందని తెలిపారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన 15 మానిటరింగ్ స్టేషన్ల ద్వారా సేకరించిన డేటా ప్రకారం, పీఎం 2.5, పీఎం 10 మలినాల స్థాయిల్లో 6 - 10 శాతం తగ్గుదల కనిపించిందని ఆయన చెప్పారు. కాగా, ఢిల్లీ స్థానిక ప్రాంతాలను కృత్రిమ వర్షాలతో తడిసి ముద్దచేసేందుకు ప్రత్యేక విమానాలు మంగళవారం(అక్టోబర్ 28) కాన్పూర్ నుంచి బయల్దేరాయి. ఢిల్లీలోని బురారీ, నార్త్ కరోల్ బాగ్, మయూర్ విహార్ వంటి ప్రాంతాల మీది మేఘాలపై ఈ విమానాలు సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ మిశ్రమాలను చల్లాయి. దాదాపు 20 శాతం తేమ ఉన్న మేఘాలను కృత్రిమ వర్షాల కోసం ఎంపిక చేశారు. సెస్నా రకం విమానం ఒక్కోటి 2 - 2.5 కేజీల బరువైన రసాయన మిశ్రమాన్ని వేర్వేరు చోట్ల వెదజల్లింది. దాదాపు 8 ప్రాంతాల్లో క్లౌడ్ - సీడింగ్‌ను చేపట్టారు.

## బీహార్‌లో బీజేపీ రిమోట్ కంట్రోల్ సర్కారు : రాహుల్ గాంధీ

ఢిల్లీ: బీహార్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రిమోట్ కంట్రోల్ ప్రభుత్వాన్ని నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇందుకోసం బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను పావుగా వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. బీహార్ రాష్ట్రంలో భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే నరేంద్ర మోడీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫర్ పూర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హర్యానా ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. 'బీహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బీహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారు. బీహార్ రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు.

## మొంథా తుపాన్ అనంతర చర్యలు వేగవంతం చేయండి

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు తక్షణమే నిత్యావసర సరుకులు అందించాలని, సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు యుద్ధప్రాతిపదికన పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "గత నాలుగైదు రోజులుగా మొంథా తుఫాన్‌ను ఎదుర్కోవడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది వరకు అంతా ఒక బృందంగా పనిచేసి నష్ట నివారణకు కృషి చేశారు. ఈ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని తెలిపారు. మరో రెండు రోజులు ఇదే స్ఫూర్తితో పనిచేస్తే బాధితులకు మరింత ఊరట లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు, అధికారులు పర్యటించి, ప్రభుత్వ సహాయక చర్యల గురించి ప్రజలకు వివరించాలని, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. మొంథా తుపాన్ వల్ల జరిగిన నష్టాన్ని త్వరితగతిన అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే నష్ట తీవ్రతను చాలా వరకు తగ్గించగలిగామని సీఎం అభిప్రాయపడ్డారు. "ఈసారి సచివాలయాలపై మైక్ అనౌన్స్‌మెంట్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేశాం. ఇది ఒక నూతన విధానం. మున్సిపాలిటీల్లో డ్రైన్లు శుభ్రం చేయడం వల్ల కాలనీలు ముంపునకు గురికాలేదు. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు 10 వేల మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచాం" అని వివరించారు. ఈ తుపాన్ కారణంగా రాష్ట్రంలో ఇద్దరు మరణించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటేనే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందని, మన చర్యలతో ప్రజల్లో భరోసా పెరిగిందని చంద్రబాబు అన్నారు.

## మెలిసా హరికేన్.. వణుకుతున్న కరీబియన్ దీవులు

ఢిల్లీ: కరీబియన్ దీవులను 'మెలిసా' హరికేన్ అతలాకుతలం చేస్తోంది. కేటగిరీ 5 హరికేన్ గా మారిన మెలిసా పలు దేశాలపై పెను విధ్వంసం సృష్టిస్తోంది. గంటకు 295 కిలోమీటర్ల భయానక వేగంతో వీస్తున్న ప్రచండ గాలులకు కరీబియన్ దేశాలు వణికిపోతున్నాయి. ఇప్పటికే జమైకాను దాటిన ఈ హరికేన్, క్యూబాలోని రెండో అతిపెద్ద నగరమైన శాంటియాగో డి క్యూబా వైపు దూసుకెళుతోంది. హరికేన్ తీవ్రతకు అనేక ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకూలాయి. వేలాది ఇళ్ల పైకప్పులు గాలిలో ఎగిరిపోయాయి. ఈ విలయానికి ఇప్పటివరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో జమైకా, హైతీ దేశాలకు చెందిన వారు చెరో ముగ్గురు ఉండగా, డొమినికన్ రిపబ్లిక్‌లో ఒకరు మరణించారు. జమైకాలోని బ్లాక్ నది పరివాహక ప్రాంతంలో మూడు కుటుంబాలు తమ ఇళ్లలోనే చిక్కుకుపోయినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. వరద ప్రవాహం కారణంగా సహాయక సిబ్బంది వారిని చేరుకోలేకపోతున్నారని తెలిపాయి. ప్రమాద తీవ్రతను గుర్తించిన అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. హరికేన్ ప్రభావిత ప్రాంతాల నుంచి దాదాపు 15 వేల మందిని ఖాళీ చేయించి తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. మెలిసా హరికేన్‌ను అత్యంత ప్రమాదకరమైన కేటగిరీ 5గా ప్రకటించడంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

బీహార్: బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు. బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.

## మోదీపై ప్రశంసలు.. వాణిజ్య ఒప్పందంపై శుభవార్త చెప్పిన ట్రంప్

ఢిల్లీ: భారత్, అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం స్పష్టం చేశారు. తన ఆసియా పర్యటనలో చివరిగా దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది. కొన్ని నెలలుగా ఈ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా ఈ చర్చలు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. "నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది" అని పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో, భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి. ట్రంప్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ పురోగతి సాధ్యమైనట్లు సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా జన్యుమార్పిడి చేయని అమెరికన్ మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తిన ట్రంప్, భారత్-పాకిస్థాన్ మధ్య మే 10న జరిగిన కాల్పుల విరమణ ఘనతను మరోసారి తన ఖాతాలో వేసుకున్నారు. అయితే, ట్రంప్ వాదనలను భారత్ ఇప్పటికే పలుమార్లు ఖండించింది. "ఆ రెండు అణు దేశాలు తీవ్రంగా ఘర్షణ పడుతున్నాయి. నేను ప్రధాని మోదీకి ఫోన్ చేసి, 'మీరు పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే, మేం మీతో వాణిజ్య ఒప్పందం చేసుకోలేం' అని చెప్పాను" అని ట్రంప్ వివరించారు. "ప్రధాని మోదీ చూడటానికి చాలా మంచి వ్యక్తి, కానీ ఆయన చాలా కఠినుడు. నేను ఫోన్ చేసిన రెండు రోజులకే వారు యుద్ధం ఆపారు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ కాల్పుల విరమణతో పాటు ఇతర సైనిక ఘర్షణలను ఆపినందుకు తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలని ఆయన ఆశించిన విషయం తెలిసిందే.

## పోలీస్ ఆపరేషన్‌లో 64 మంది మృతి

బ్రెజిల్: బ్రెజిల్‌లోని రియో డి జెనీరో నగరం యుద్ధ క్షేత్రాన్ని తలపించింది. డ్రగ్స్ రవాణా చేసే ఓ ప్రమాదకర ముఠాను లక్ష్యంగా చేసుకుని పోలీసులు, సైనికులు చేపట్టిన భారీ ఆపరేషన్ హింసాత్మకంగా మారింది. మంగళవారం జరిగిన ఈ భీకర కాల్పుల్లో 60 మంది అనుమానిత స్మగ్లర్లు, నలుగురు పోలీసు అధికారులు మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనలో మరో 81 మందిని అరెస్ట్ చేశారు. రియోలోని మురికివాడలైన కాంప్లెక్సో డి అలెమావో, పెన్హా ప్రాంతాల్లో క్రియాశీలకంగా ఉన్న "రెడ్ కమాండ్" అనే డ్రగ్స్ ముఠాను ఏరివేసేందుకు సుమారు 2,500 మంది పోలీసులు, సైనికులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. హెలికాప్టర్లు, సాయుధ వాహనాలతో మురికివాడలను చుట్టుముట్టి దాడులు నిర్వహించారు. పోలీసుల చర్యను ప్రతిఘటించడం వల్లే అనుమానితులు మరణించారని రియో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆపరేషన్‌లో 93 రైఫిళ్లు, అర టన్నుకు పైగా మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. నగర చరిత్రలోనే ఇది అతిపెద్ద ఆపరేషన్ అని గవర్నర్ క్లాడియో కాస్ట్రో తెలిపారు. ఈ భారీ ఆపరేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించడంపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది ఒక "మహా విషాదం" అని హ్యూమన్ రైట్స్ వాచ్ అభివర్ణించింది. ప్రతీ మరణంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. ఈ దాడి కారణంగా రియో నగరంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆపరేషన్‌కు నిరసనగా ముఠా సభ్యులు నగరంలోని పలు ప్రధాన రహదారులను దిగ్బంధించారు. సుమారు 70 బస్సులను అపహరించి, వాటిని అడ్డంగా పెట్టి నిప్పంటించారు. దీంతో నగరంలో రవాణా వ్యవస్థ స్తంభించింది. కాల్పుల మోతతో రెండు ప్రాంతాల్లోని 46 పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ తరహా ఆపరేషన్లు డ్రగ్స్ ముఠాల నాయకులను పట్టుకోవడంలో విఫలమవుతున్నాయని, కింది స్థాయి సభ్యులను చంపడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. "ఇవి యుద్ధంలో జరిగే మరణాల్లా ఉన్నాయి. కేవలం కాల్పులు జరిపి వెళ్లిపోవడం సరైన వ్యూహం కాదు" అని సామాజిక శాస్త్రవేత్త లూయిస్ ఫ్లేవియో సపోరి వ్యాఖ్యానించారు. ఇది ప్రజా భద్రతా విధానం కాదని, పేదలను నిర్మూలించే చర్య అని మరియెల్ ఫ్రాంకో ఇన్‌స్టిట్యూట్ వంటి స్థానిక హక్కుల సంస్థలు ఆరోపించాయి.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం.. రాష్ట్రానికి ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్: హైదరాబాద్ వాసులు బుధవారం ఉదయం భారీ వర్షంతో నిద్రలేచారు. నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే కుండపోతగా వర్షం కురుస్తోంది. ఇదిలా ఉండగా, రానున్న గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వాతావరణ శాఖ సూచన ప్రకారం, రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు కూడా భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తూ, ఆ రోజుకు 'ఎల్లో అలర్ట్' ప్రకటించింది.

### మొంథా తుపాను ప్రభావం

మొంథా తీరాన్ని తాకడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని కచ్చితమైన అంచనాలకు పేరుగాంచిన 'తెలంగాణ వెదర్‌మ్యాన్' తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, సూర్యాపేట, ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆయన వివరించారు. కొన్ని ప్రాంతాల్లో 80 నుంచి 180 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఐఎండీ సైతం నగరంలో మోస్తరు వర్షాలతో పాటు బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు ఉదయం పూట పొగమంచు లేదా మబ్బులతో కూడిన వాతావరణం ఉంటుందని వెల్లడించింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణాలు చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఏ వర్గం ఎటు వైపు..!?

జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ పోరులో కీలక పరిణామం. సామాజిక సమీకరణాలే ఇక్కడ గెలుపు ఓటములను డిసైడ్ చేయనున్నాయి. దీంతో.. పార్టీలు వర్గాల వారీగా మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఇదే సమయంలో కమ్మ సంఘాల నేతలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. అటు బీఆర్ఎస్ కమ్మ వర్గాని కే సీటు ఇవ్వటంతో.. వారి మద్దతు పైన ఆశలు పెట్టుకున్నాయి. మైనార్టీ ఓటింగ్ కీలకంగా మారు తోంది. బీజేపీ నియోజకవర్గంలో కొత్త లెక్కలను తెర మీదకు తీసుకొస్తోంది. అసలు జూబ్లీహిల్స్ లో ఏ వర్గం ఎటువైపు ఉంది.. ఎవరికి కలిసి వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. సామాజికవర్గాల లెక్కలు ఇక్కడ కీలకంగా మారాయి. దీంతో, మూడు పార్టీలు కులాల వారీగా ఆకర్షించి, గంపగుత్తగా ఓట్లు వేయించుకోవడానికి శ్రమిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్, బీఆర్ఎసలు ఇప్పటికే కీలకమైన నేతలను రంగంలోకి దించాయి. ఎన్నికల వేళ కార్తిక మాసం కూడా రావడంతో కులాల వారీగా పసందైన విందులకు ఆయా పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. వారిలో పురుషులు 2,08,561, మహిళలు 1,92,779, ఇతరులు 25 మంది ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన పార్టీలు అన్ని రకాల ప్రయత్నాలూ చేస్తున్నాయి. ఓటర్లలో బీసీలు 1.34 లక్షల మంది ఉండగా, ముస్లింలు 1.20 లక్షల మంది ఉన్నారు. ఇక, కమ్మ సామాజిక వర్గ ఓట్లు 22,746 ఉన్నాయి. ఎస్సీ ఓట్లు 28,350 ఉండగా.. అందులో మాదిగ 15,693బీ మాల 12657 ఓట్లు ఉన్నాయి. రెడ్డి 17,641, లంబాడీ 11364, క్రైస్తవులు 19,396 మంది ఓటర్లున్నారు. ఓట్లను దక్కించుకోవడానికి పార్టీల నేతలు కుల పెద్దలతో చర్చిస్తున్నారు. వార్గాల వారీగా మద్దతు కూడగట్టేందుకు తమ పార్టీల్లో ఉన్న ఆయా కులాల నేతలను ఇన్‌చార్జిలుగా నియమించి, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కసరత్తుల చేస్తున్నారు. మాగంటి సునీత కు బీఆర్ఎస్ సీటు కేటాయించింది. కమ్మ వర్గానికి చెందిన వారు కావటంతో సునీతకు ఆ వర్గం ఓట్ల మద్దతు పైన బీఆర్ఎస్ ఆశలు పెట్టుకుంది. పార్టీకి చెందిన కమ్మ నేతలు పువ్వాడ అజయ్, ఇతరులను రంగం లోకి దించి సమావేశాలు జరుపుతోంది. అటు కాంగ్రెస్ కమ్మ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి ఇప్పటికే కాంగ్రెస్ అదే సామాజికవర్గానికి చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును రంగంలోకి దించింది. నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కూడా తెరవెనక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో కమ్మ సంఘాల నేతలు సీఎం రేవంత్ తో భేటీ అయ్యారు. తమ మద్దతు కాంగ్రెస్ కే ఉంటుందని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో తమ వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్ ను కోరగా.. సానుకూలంగా స్పందించారు. అమీర్ పేట మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పైన సీఎం ను కోరగా..అందుకు అంగీకరించినట్లు సమాచారం. ఇక.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సామాజికవర్గ ఓట్లన్నీ తనకే పడతాయనే ధీమాలో ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ ఆ ఓట్లను గండికొట్టేందుకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను రంగంలోకి దించింది. బీజేపీ తరఫున లంకెల దీపక్‌రెడ్డి బరిలో ఉన్నారు. నియోజకవర్గంలో రెడ్డి ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలో ఉండడంతో ఆయా ఓట్లను దక్కించుకోవడానికి కిషన్‌రెడ్డి దృష్టి సారించారు. మునుగోడు ఉప ఎన్నిక తరహాలోనే బీఆర్ఎస్ పార్టీ కులాల వారీగా తమ నేతలు, ఎమ్మెల్యేలను రంగంలోకి దింపి సంప్రదింపులు జరుపుతోంది. దీంతో.. ఈ సమీకరణాలతో తుది గెలుపు ఎవరికి దక్కుతుందనేది ఉత్కంఠగా మారుతోంది.

# డాక్టర్ మామిడి ప్రమీల అడ్వకేట్ కి ఘన సన్మానం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).నల్గొండ జిల్లా కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న మామిడి ప్రమీలకు వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ డాక్టర్ ప్రధానం చేసినందుకు గాను నేడు నల్గొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అడ్వకేట్ డాక్టర్ మామిడి ప్రమీల గారిని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి మరియు సెక్రెటరీ మంద నాగేష్ సీనియర్ అడ్వకేట్స్ అనంతల శంకరయ్య ఎస్ ఆర్ ఠాగూర్ బిఎస్పి పార్టీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ ఎండి మస్యుద్దిన్ అడ్వకేట్ మా అసోసియేషన్ అధ్యక్షులు ఏర్పుల కామేశ్వర్ అడ్వకేట్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం నాయకురాలిగా , సాంస్కృతిక కళాకారుల విభాగం నాయకురాలిగా మరియు ప్రముఖ విద్యావేత్తగా మహిళ న్యాయవాదిగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ఎంతోమందికి సేవ చేసినందుకు గాను వారికి డాక్టర్ రావడం చాలా గొప్ప అభినందనీయమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బార్ అడ్వకేట్స్ సభ్యులు , మహిళా సభ్యులు కోర్టు సిబ్బంది లైసెన్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

## చాక్ కమిటి ఎన్నుకున్న తర్వాత బీసీ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు 42 శాతం రిజర్వేషన్ లు సాధించటం కొరకు 18 వ తారీకు బంద్



స్వచ్ఛందంగా చేయడం జరిగింది. దానిలోని భాగంగానే నల్గొండ జిల్లా లో ఆధ్వర్యంలో జాక్ కమిటీ ఈ రెండు మూడు రోజుల్లో అన్ని బీసీ,కుల సంఘాలతో మాట్లాడి జిల్లా చైర్మన్ ను ఎన్నుకున్న తర్వాత రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది దానిలోని భాగంగానే 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలనే డిమాండ్ తో అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకొని పోయి ప్రధాన మంత్రిని కలవాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న బీసీ జనాభా గురించి చెప్పి 42% రిజర్వేషన్ సాధించేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి అనంతయ్య ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు తిరందాసు సంతోష్ కుమార్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు పుట్టా వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, జిల్లా కార్యదర్శి తిరుపతయ్య గౌడ్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ సికింద్రాబాద్ జనగాం రైల్వే స్టేషన్లో అదనపు స్టాపేజ్ మంజూరు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ కి చేసిన విజ్ఞప్తి మేరకు, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ సికింద్రాబాద్ శతవాహన ఎక్స్‌ప్రెస్ రైలుకు జనగాం రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ మంజూరు చేసినట్లు ప్రకటించింది.ఈ సదుపాయం ప్రయోగాత్మకంగా 2025 అక్టోబర్ 30వ తేదీ నుండి అమల్లోకి రానుంది.జనగాం జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడి ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు వ్యాపారవేత్తలు తరచూ హైదరాబాద్, విజయవాడలకు ప్రయాణిస్తుంటారు,శతవాహన ఎక్స్‌ప్రెస్‌కు జనగాం స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించడం వలన ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుంది, ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడుతుంది. ఈ ప్రజా విజ్ఞప్తిని గౌరవించి తక్షణం స్పందించిన దక్షిణ మధ్య రైల్వే యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.అలాగే, ఆయన ఈ నిర్ణయం జనగాం , పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## విజయవాడ సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్ప్రెస్ జనగాం రైల్వే స్టేషన్లో అదనపు స్టాపేజ్ మంజూరు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ కి చేసిన విజ్ఞప్తి మేరకు, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ %- సికింద్రాబాద్ శతవాహన ఎక్స్‌ప్రెస్ రైలుకు జనగాం రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ మంజూరు చేసినట్లు ప్రకటించింది.ఈ సదుపాయం ప్రయోగాత్మకంగా 2025 అక్టోబర్ 30వ తేదీ నుండి అమల్లోకి రానుంది.జనగాం జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడి ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు వ్యాపారవేత్తలు తరచూ హైదరాబాద్, విజయవాడలకు ప్రయాణిస్తుంటారు,శతవాహన ఎక్స్‌ప్రెస్‌కు జనగాం స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించడం వలన ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుంది, ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడుతుంది. ఈ ప్రజా విజ్ఞప్తిని గౌరవించి తక్షణం స్పందించిన దక్షిణ మధ్య రైల్వే యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.అలాగే, ఆయన ఈ నిర్ణయం జనగాం , పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## జాక్ కమిటి ఎన్నుకున్న తర్వాత బీసీ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు 42 శాతం రిజర్వేషన్ లు సాధించటం కొరకు 18 వ తారీకు బంద్ స్వచ్ఛందంగా చేయడం జరిగింది. దానిలోని భాగంగానే నల్గొండ జిల్లా లో ఆధ్వర్యంలో జాక్ కమిటీ ఈ రెండు మూడు రోజుల్లో అన్ని బీసీ,కుల సంఘాలతో మాట్లాడి జిల్లా చైర్మన్ ను ఎన్నుకున్న తర్వాత రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది దానిలోని భాగంగానే 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలనే డిమాండ్ తో అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకొని పోయి ప్రధాన మంత్రిని కలవాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న బీసీ జనాభా గురించి చెప్పి 42% రిజర్వేషన్ సాధించేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి అనంతయ్య ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు తిరందాసు సంతోష్ కుమార్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు పుట్టా వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, జిల్లా కార్యదర్శి తిరుపతయ్య గౌడ్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ వచ్చిన సందర్భంగా లాయర్ మామిడి ప్రమీలకు సన్మానం





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రమీల మామిడి అడ్వకేట్ కి డాక్టరే డాక్టరేట్ వచ్చిన సందర్భముగా నల్గొండ బార అసోసియేషన్ ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో బారు ప్రెసిడెంట్ అనంత రెడ్డి వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి సీనియర్ అడ్వకేట్ రామచంద్రావు శ్యాంసుందర మహిళా న్యాయవాదులు నూకల సంధ్యారాణి ఫాతిమా మేడం నాంపల్లి భాగ్య ఫ్యామిలీ కోట్ పి పి జవహర్లాల్ వసంతరావు భీమాంజనేయరెడ్డి ఏనుగుల వెంకట్ రెడ్డి సార్ పెరుమల్ల శేఖర్ జెనిగల రాములు కట్టెల శివ

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేయాలని మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రాజకీయాలకే పరిమితమై విద్యార్థుల భవిష్యత్ తోటి చలగాటమాడుతోంది. విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్లని విడుదల చేసి విద్యార్థులని చదువుకో దూరం కాకుండా చూడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు1) ఎస్సీ/ ఎస్టీ /బీసీ /ఈ బీసీమైనారిటీ విద్యార్థుల గత రెండు సం. ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు వెంటనే చెల్లించాలి. 2)ఇంజినీరింగ్ - పి.జి డిగ్రీ - ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే బి సి/ ఈ పి సి విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలి. 3)-ఎస్ సి, ఎస్ టి, బి సి కాలేజి హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు 1500 నుండి 3 వేలకు, పాటశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 1100 నుంచి 2 వేలకు పెంచాలి. 4) కాలేజి విద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలి. 5) బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాటశాలలు - 50 డిగ్రీ కాలేజిలు మంజూరు చేయాలి. 6) ఎస్ సి /ఎస్ టి /బి సి. విద్యార్థులకు 300 కాలేజి హాస్టళ్ళు కొత్తగా ప్రారంబించాలి. 7)దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థులందరికి "స్టై ఫండు" మంజూరు చేయాలి 8)బి.సి కాలేజి హాస్టల్లకు, గురుకుల పాటశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి. 9) ఐ ఐ టి , ఐ ఐ ఎంకోర్సులు చదివే వారికీ ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేయాలని కోరారు. 10)బి.సి స్టడీ సర్కిల్ బడ్జెట్ ను 200 కోట్లకు పెంచాలి. 11) 20 వేల కోట్లతో బిసి సబ్-ప్లాన్ ఏర్పాటు చేయాలి. 12)జూనియర్ అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండు రూ. వెయ్యి నుంచి రూ. 10 వేలకు స్టై ఫండ్ పెంచాలి. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా నాయకులు అనంత నాగరాజ్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గాధగోని మహేష్ గౌడ్ , సురేషు ,గణేష్ ,నాగేందర్ ,మహేందర్ పృథ్వీరాజ్ ,యాదవ్ ,సుంకరబోయిన మల్లేష్ యాదవ్ ,జక్కుల సతీష్, తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు ..



హైదరాబాద్ అక్టోబర్ 29 :(లోకల్ గైడ్ ప్రతినిధి)మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 400 వందల మంది ఇతర పార్టీ నాయకులు... సిఎన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల మనసు కాంగ్రెస్ వైపు మారుతోంది. అభివృద్ధి, సమానత్వం, ప్రజా సంక్షేమమే మా లక్ష్యం. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు ఈ ప్రజా యాత్రలో భాగమవుతున్నారు" అన్నారు..ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే బాలు నాయక్ బిర్లా ఐలయ్య ,వేముల వేరేషం ,బాలు నాయక్ ఎమ్మెల్సీబలమూర్ వెంకట్ , సీఎన్ రలరెడ్డి ,చైర్మన్లు మల్ రెడ్డి రామ్ రెడ్డి పటేల్ రమేష్ రెడ్డి జరిపటీ జైపాల్ ఓబేదుల్ల కొత్వాల్ కాంగ్రెస్ నాయకులు భవాని శంకర్ , డివిజన్ నాయకులు,పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు...



## మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్. దేవరకొండ కోమ్మెపల్లి గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో వరదనీటిలో చిక్కుకున్న విద్యార్థులను తక్షణమే స్పందించి సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తరలించారు.మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు రోడ్ల పైకి అనవసరంగా రాకూడదు అని అన్నారు.

# మాల సమస్య కోసం కృషి చేస్తా వెంకటస్వామి



హైదరాబాద్ అక్టోబర్ 29 : (లోకల్ గైడ్ ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం ముచ్చింతల గ్రామ పరిధిలోని ఎస్ వి గార్డెన్ లో మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి అదేవిధంగా అతిథిగా పాల్గొని మాట్లాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య

# లంకాలదీపక్ రెడ్డిని గెలిపించండి రాములు పిలుపు



హైదరాబాద్ అక్టోబర్ 29 :(లోకల్ గైడ్ ప్రతినిధి) జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి లంకాల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ నేషనల్ కమిషన్ మాజీ సభ్యులు రాములు కోరారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహీమత్ నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు కేంద్రంలో నరేంద్ర మోడీ చేపట్టి సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు కార్మిక నగర్ లో బస్తీల సమస్యలు పరిష్కరించడంలో స్థానిక నేత విఫలమయ్యారని ఆయన విమర్శించారు కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు ఈ సమావేశంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అంబర్పేట బిజెపి నేత కరుణ్ తదితరులు పాల్గొని దీపక్ రెడ్డి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు



# మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రం మెదులుకొని గ్రామస్థాయి వరకు అధికారులు సిబ్బంది అందరూ వారి వారి కార్య స్థానాల్లో ఉండాలి.

### వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణనాష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. జిల్లా డివిజన్ స్థాయి అధికారులతో టెలికాన్ఫిడెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది అందరూ వారి వారి కార్య స్థానాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఆమె మొంథా తుఫాన్ ప్రభావం పై జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ఎవరు సాధ్యమైనంత వరకు ఇళ్లనుండి బయటకు రావద్దని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని చెప్పారు. రైతులు పొలం పనుల నిమిత్తం పోలాలకు వెళ్ళవద్దని, అలాగే పంట కోతలు చేయవద్దని, పొలాలకు వెళ్లిన సమయంలో వాన నీటిలో పాముకాటు గురయ్యే అవకాశం ఉందని ,అలాగే పిడుగుపాటు,ఇతర ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. వీటన్నిటి నుండి సురక్షితంగా ఉండేందుకు ఇళ్లలో ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షం వల్ల తడిసి పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండకుండా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అలాంటి ఇండ్లను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వర్షాల నేపద్యంలో పాఠశాలలకు, అంగన్వాడీలకు సెలవు ప్రకటించడం జరిగిందని, అయినప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు,, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా సంబంధిత ఆర్సీవోలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా పాఠశాలల్లో పారిశు



ధ్య,ఆరోగ్య సమస్యలు, విద్యుత్ ప్రమాదాలు,ఇతర సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పశువులను పొలాల్లోకి వదల వద్దని, అలా వెళ్లడం వల్ల పిడుగుపాటుకు పశువులు చనిపోయే ఆస్కారం ఉందని తెలిపారు. వర్షాలనేపద్యంలో ప్రజలుప్రత్యేకించి యువత వాగులు, వంకలు, నదుల వద్దకు ఈత కొట్టేందుకు,బట్టలు ఉతికేందుకు, చేపలు పట్టేందుకు ఎవరు వెళ్ళవద్దని, అలాగే లోతట్టు కాజ్ వేలు, పొంగి ప్రవహించే బ్రిడ్జిలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని దాన్యం, పత్తి కోతలు చేయవద్దని రైతులను కోరారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం ,పత్తి పంటలు తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా టార్పాలిన్లు కప్పి ఉంచాలని అన్నారు . ఎక్కడైనా రహదారులు దెబ్బ తిన్న ,కోతకు గురైన, తెగిపోయిన, గుంతలు పడిన వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఎక్కడైనా వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వేలాడే వైర్లు ఉంటే సరిచేయాలని, ఎవరు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.దేవరకొండ డివిజన్లో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనందున ఈ ప్రాంతంలోని మారుమూల, గిరిజన తండాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇక్కడి క్షేత్రస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలో నే అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. మొంథ తుఫాన్ కారణంగా భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయా శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజలు వర్షానికి సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 18004251442 కు తెలియజేయాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, భారీ వర్షాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.

# వర్షం కాదు అడ్డంకి.. ప్రజాసేవే మా పరమావధి



హైదరాబాద్ అక్టోబర్ 29 :( లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రచారానికి, ప్రజలతో మమేకం కావటానికి వర్షం అడ్డంకి కాదని ఆత్మస్థైర్యం ముఖ్యమని నిరూపించారు మాగంటి సునీతమ్మ . బుధవారం శ్రీనగర్ కాలనీ డివిజన్ లోని వడ్డెర బస్తి, సుభాష్ నగర్ లలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి , బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా గార్లతో కలసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ వర్షాన్ని లెక్క చేయకుండా గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీవాసులు ఆత్మీయంగా పలకరించి గోపన్న సేవలను మర్చిపోమని, జూబ్లీహిల్స్ గడ్డపై బీఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగిరి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రచారంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్



మార్మోగుతున్న జై కాంగ్రెస్ నినాదాలు హైదరాబాద్ అక్టోబర్ 29 (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో గడపగడపకు వెళ్తున్న నవీన్ యాదవ్ కు ఓటర్లు తమ మద్దతును తెలుపుతూ హస్తం గుర్తుకే ఓటు వేస్తామని తప్పక భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని గతంలో చేసిన సేవలను యాది చేసుకుంటున్నారు...

## జెడ్ వీరభద్రాపురం నుండి కొమరం గుంపుకు సీసీ రోడ్డు మంజూరు చేయాలి

సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి



భద్రాద్రి జిల్లా,దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :జడ్ వీరభద్రాపురం నుండి కొమరం గుంపు సీసీ రోడ్డు మంజూరు చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి మాట్లాడుతూ జెడ్ వీరభద్రపురం తెల్లం రాంబాబు ఇంటి నుండి కొమరం వీరయ్య ఇంటి వరకు 1500 మీటర్లు పొడవు సీసీ రోడ్ మధ్యలో రెండు కలవర్టులు ఏర్పాటు చేయడం వల్ల 80 కుటుంబాలకు రోడ్డు సౌకర్యం కల్పించినట్లు అవుతుందని, ప్రతీ రోజు, అను నిత్యం రైతులు నానా ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారని, రోడ్డు సౌకర్యం బాగాలేక కొమరం గుంపు కనితి గుంపుకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, తక్షణమే ప్రభుత్వ అధికారులు కలగజేసుకొని సీసీరోడ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీ మొత్తంలో బ్లీచింగ్ పౌడర్ జల్లించాలని, వీధిలైట్లు మొత్తం వెలిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, నరసింహారావు, భద్రమ్మ, గంగమ్మ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షోలు

భారత రాష్ట్ర సమితి ( బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు (కేటీఆర్) జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో అక్టోబర్ 31, 2025 నుంచి నవంబర్ 9, 2025 వరకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయనున్నారు.

హైదరాబాద్ అక్టోబర్ 29 : ( లోకల్ గైడ్ ప్రతినిధి)ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్టోబర్ 31న షేక్‌పేట్, నవంబర్ 1న రెహమత్ నగర్, నవంబర్ 2న యూసుఫ్‌గూడ, నవంబర్ 3న బోరబండ, నవంబర్ 4న సోమాజిగూడ, నవంబర్ 5న వెంకట్రావు నగర్, నవంబర్ 6న ఎర్రగడ్డ డివిజన్లలో వరుసగా రోడ్ షోలు నిర్వహించనున్నారు. అనంతరం, నవంబర్ 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో కార్యక్రమం ఉంటుంది. ఈ ప్రచారం నవంబర్ 9, 2025న షేక్‌పేట్ నుంచి బోరబండ వరకు నిర్వహించే బైక్ ర్యాలీతో ముగుస్తుంది.

## కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పేదలకు వరం



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లోకల్ గైడ్ కేశంపేట:కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్,చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం లో ని సమావేశ హాల్ నందు కేశంపేట్ మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి 100166/ చొప్పున చెక్కును అందించారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్వో రాజేందర్ రెడ్డి,ఆర్ ఐ నరసింహులు,పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్, మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,భాస్కర్ గౌడ్,కర్నాకర్,అనుమగాల్ల రమేష్ సర్పంచ్ కృష్ణన యాదవ్, మల్లేష్ ,తుమ్మల గోపాల్,ముత్యాల్ రెడ్డి కర్నకోట శ్రీనివాస్,అమెర్,తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధితులను గుర్తించి ఆదుకోవాలి..

అఖిల భారత రైతు -కూలీ సంఘం

(ఏ.ఐ.కె.ఎం.ఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు.వి కోటేశ్వరరావు..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).గత మూడు రోజులుగా మొంథా తుఫాన్ తో భారీగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా (వరి,పత్తి,మొక్కజొన్న, బొప్పాయి, నిమ్మ,)తదితర రైతుల పంటలతో పాటు సాధారణ, పేద ప్రజలకు ఇండ్లు, ఆస్తి నష్టం జరిగింది, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను, జరిగిన నష్టాన్ని గుర్తించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో జిల్లా ఏ.ఐ.కె.ఎం.ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ లో వరి ఉత్పత్తిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. పత్తి ఉత్పత్తి లో ఆదిలాబాద్ తరువాత మనజిల్లా రెండో స్థానంలో ఉంది. ఉద్యాన వన ఉత్పత్తి లో ప్రథమ స్థానంలో ఉంది. పత్తి, వరి పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ చాలా నష్టం కలిగించింది. గత యాసంగిలో కేవలం నాలుగు శాంతం మాత్రమే వరి కొనుగోలు చేశారు. రైతులు 845కోట్లు బోనస్ ను కోల్పోయారు. ఇప్పుడు ఈ తుఫాన్ ప్రభావం తోని అన్ని రకాల పంటలు తడిసి పోవటం వలన ప్రభుత్వమే కనీసం మద్దతు ధర తో కొనుగోలు చేయాలి. ప్రకృతి వైపరిత్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ఐకేపీ సెంటర్స్ ల్లో పోసిన ధాన్యం తడిసి మొలకలేత్తాయని అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మద్దతు ధర చెల్లించాలని అన్నారు. మొంథా తుఫాన్ గాలి వానతో చేతికొచ్చిన పంటలు నేల మట్టం అయ్యాయని పేర్కొన్నారు. నిరుపేదల ఇండ్లు ధ్వంసం అయ్యాయని, లోతట్టు గ్రామాలు నీట మునిగాయని తెలిపారు. అధికారులు నిర్వాసితులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, కరెంట్ ట్రాన్సపార్మర్, స్తంబాల వద్దకు వెళ్ళవద్దని, శిదిలావస్థకు చేరిన భవనాలు, మట్టి గోడలకు దూరంగా ఉండాలని తెలిపారు. అధికారులు వైద్య సేవలతో పాటు 24 గంటలు అప్రమత్తతతో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి, కల్లూరి అయోధ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన దీక్షకు సంగీబావం తెలిపిన న్యూడేమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోగత 40 రోజుల క్రితం బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి పై జరిగిన దాడికి పాల్పడిన దొషులని చట్ట ప్రకారం శిక్షించాలని, భౌతిక దాడిని నిరసిస్తూ న్యాయ పోరాటంకై బయ్యారం బస్టాండ్ సెంటర్ లోని డా. బాబా, సాహెబ్ అంబేత్కర్ గారి విగ్రహం ముందు 3 వ రోజు,రిలే నిరసన దీక్షకు సంగీబావం, మద్దత్తు ప్రకటించిన సిపిఐ న్యూ డెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ బయ్యారం మండలంలో గత కొంతకాలంగా భౌతిక దాడులు చేస్తూ ప్రజల్లో ఆందోళన, అశాంతిని కలిగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గతంలో అధికార పార్టీ వారు ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు చేసే పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు సొంత పార్టీ నాయకుల పైనే అవినీతిని ఒంటెద్దు పోకడలను, స్వార్థ రాజకీయాలు చేస్తున్న వ్యక్తులను ప్రశ్నించిన పాపానికి సొంత పార్టీ నేతలపైనే భౌతిక దాడులకు తెగబడడం క్షమించరాని నేరమని బయ్యారంలో గతంలో నేత చల్ల గోవర్ధన్, మరొక %దీజ% నేత వినయ్ గౌడ్, ఇర్సులాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేస నిరంజన్, ఇప్పుడు బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి పైన వరుస దాడులు చేయడం చాలా దూర్మార్గం అని బయ్యారం మండలంలో పోలీస్ వారు చట్టాన్ని రక్షించి ఇలాంటి ఘటనలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఉండాలని ఆయన కోరారు నాయిని శ్రీనివాస్ రెడ్డి అనే సొంత పార్టీ నాయకుడిపై భౌతిక తేడాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని దీనిని తక్షణమే పార్టీ అధిష్టానం చూసి పరిష్కారం చూపించి ఉండాల్సి ఉండాలని సొంత పార్టీ నేత అధికార పార్టీలో ఉండి న్యాయపోరాటానికి దిగడం బాధాకరమని అన్నారు ఇలాంటి ఘటనలు బయ్యారం మండలంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం,రాష్ట్ర కమిటీ న్యూడెమోక్రాసి సభ్యులు కార్యదర్శి, తుడుం వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరావు, %×ఖీఖ% నాయకులు నేతగాని రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు %తీఏ% పురం మాజీ సర్పంచ్ పోలిపోయిన వెంకటేశ్వర్లు తొట్టి అశోక్, బాలాజీ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరభద్రం బండి యాదగిరి గుగులోత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ఎన్ఎస్ఎస్ సహకారంతో సర్దార్ 125 యూనిట్ మార్చ్ నిర్వహణ.

రాజ్యసభ సభ్యులు కేసరి డేన్ సింహా జ్వాల.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను దేశభక్తిని పెంపొందించేందుకుగాను, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ఎన్ఎస్ఎస్ సహకారంతో "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను నిర్వహించనున్నట్లు ఎంపీ, రాజ్యసభ సభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ జ్వాల తెలిపారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రం అమలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జిగా నియమితులైన ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నల్గొండ, సూర్యాపేట జిల్లాల అధికారుల తో కలిసి మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడారు. సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్యత,దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర , జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 31 నుండి నవంబర్ 25 వరకు జిల్లాలలో విడతలవారీగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ లో 3 రోజుల పాదయాత్రను జిల్లాస్థాయిలో నిర్వహించాలని, ప్రతి పాదయాత్ర 8 నుండి 10 కిలోమీటర్లు ఉండేలా చూడాలని, ఈ పాదయాత్రలో కనీసం 500 మంది యువత, విద్యార్థులు పాల్గొనేలా చూడాలని ఆయన అధికారులతో కోరారు.సర్దార్ఏ 150 యూనిటీ మార్చ్ నిర్వహించడంలో భాగంగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో కోర్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఇందులో విశ్రాంత ఐఏఎస్ అధికారులు, జిల్లా యువజన సర్వీస్ల అధికారి, ఇతర అధికారులు, ప్రతినిధులతో కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ విషయమై ప్రతివారం జాతీయ స్థాయి కోర్ కమిటీ సమీక్షలు నిర్వహిస్తున్నదని వెల్లడించారు. సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ కార్యక్రమాలలో భాగంగా జిల్లా స్థాయిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితానికి సంబంధించి ప్రజలకు యువతకు తెలియజేయడం, వైద్య శిబిరాల నిర్వహణ ,యోగ క్యాంపులు, ఎగ్జిబిషన్లు, వర్క్ షాప్ ల నిర్వహణ ,కళాశాల,పాఠశాల విద్యార్థులకు డిబేట్,ఇతర కాంపిటీషన్ల నిర్వహణ, వీధి నాటకాలు, ప్రచారాలు, స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టాలని ఆయన తెలిపారు. ఇందుకుగాను ఆయా జిల్లాల వారీగా రూట్ మ్యాప్ ను రూపొందించాలన్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో నవంబర్ 12, 13 తేదీలలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఇదే అంశంపై నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎంపీ, రాజ్యసభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ జ్వాల ,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో సర్దార్ ఏ 150 యూనిట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అడిషనల్ ఎస్పీ రమేష్, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు ,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎం డి అక్బర్ అలీ, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,మై భారత్ ప్రతినిధి కృష్ణ ,సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ 150 యూనిటీ మార్చి పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

## ఎన్నోసొంవత్సరాల కళా కు పూర్తి సహకారం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లాపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన పాటిగడ్డ గ్రామ ప్రజలు మాజీ ఎంపిటీసీ లంకల సురేష్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామనికి ఎన్నో సంవత్సరాలనుండి రాకపోకలు ఇబ్బందిగా ఉండేది వ్యవసాయ పొలానికి వెళ్లాలంటే వర్షాకాలం వచ్చిందంటే వాగు పొంగి పోర్లేది. దీనికి పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీ ప్రత్యేక ధన్యవాదాలు ఎన్నో సంవత్సరం నుండి ఎదురుచూస్తున్నటువంటి పాటిగడ్డ వాగుపై బ్రిడ్జి మరియు ఆర్ అండ్ బి రోడ్ నుంచి జెడ్పి రోడ్ వయా పాటిగడ్డ వరకు వీటిలో మంజూరు చేసినందుకు వారికి పాటిగడ్డ గ్రామస్తులు తరపున మరియు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ లంకాలసురేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు పాటిగడ్డ గ్రామానికి బ్రిడ్జి మంజూరి అయిన తర్వాతనే గ్రామానికి వస్తాను ఆప్పటివరకు రాను అని ఒక శపథం చేసి మాట నిలబెట్టుకున్న మా ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు

# రైతు సంఘం ఆధ్వర్యంలో సొసైటీ ఫార్మాలిటీ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా దొడ్డ ప్రభుదాస్ కార్యదర్శిగా మచ్చ రామారావు




చర్ల : లోకల్ గైడ్ :చర్ల లో జరిగిన అసైన్మెంట్ రైతుల సమావేశంలో రైతు సంఘం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు పాల్గొని మాట్లాడారు. 1964లో దళితులకు 116 ఎకరాల భూమిని 32 మంది రైతులకు ఇచ్చారని తెలిపారు. ఆనాటి నుంచి ఇప్పటివరకు పట్టాల కోసం ఎన్ని సార్లు తిరిగినా అధికారులు ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం అసైన్మెంట్ భూములకు పట్టాలిస్తామని కళ్యాణి భూ భారతిలో దరఖాస్తులు పెట్టుకోమని చెప్పారని, దరఖాస్తులు పెట్టిన అధికారులు తీసుకోవడం లేదని అన్నారు. ఈ సందర్భంగా రైతులందరూ కలిసి సొసైటీ ఫార్మాలిటీ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ నూతన కమిటీకి అధ్యక్షుడిగా దొడ్డ ప్రభుదాస్, కార్యదర్శిగా మచ్చ రామారావు, సహాయ అధ్యక్షులుగా కనుకు వీరభద్రం, సహాయ కార్యదర్శిగా చింతల చంద్రం, కమిటీ మెంబర్లుగా ప్రభుదాస్ కనుకు వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటేశ్వర్లు, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పట్టాలిచ్చేంత వరకు దశల వారి పోరాటాలు చేపడతామని అన్నారు. ఎవరికి ఇవ్వాలో ప్రభుత్వం ఈ సమస్యని గుర్తించాలని కోరారు.

## మాటిచ్చి నిలబెట్టుకున్న మహానుభావుడు వీర్లపల్లి శంకర్

కాంగ్రెస్ నాయకులు జటావత్ రవీందర్ నాయక్



లోకల్ గైడ్ కేశంపేట : కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామానికి ఉన్న మొట్టమొదట సమస్య వాగు వర్షాకాలం రావడంతో రాకపోకలు ఇబ్బంది గా ఉండేది. వ్యవసాయ పొలాలకు పోవటానికి వీలు లేని పరిస్థితి ఉండేది. దీనికి పరిష్కారం చూపిన షాద్నగర్ శాసనసభ్యులు విరపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు గ్రామానికి ఉన్న వాగు సమస్యను దృష్టిలో పెట్టుకొని మళ్లీ నేను పాటిగడ్డ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం నిధులతో మళ్లీ గ్రామంలో అడుగు పెడతానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న మహానుభావుడు వీర్లపల్లి శంకర్ అని కాంగ్రెస్ నాయకులు జటావత్ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటిగడ్డ గ్రామ ప్రజలు పాల్గొనీ సంతోషం వ్యక్తం చేశారు.

## పరభాష కంటే మాతృభాషే ముద్దు

-గీతం జాతీయ సదస్సు

ప్రారంభోత్సవంలో వేగా కన్వేయర్స్..ఎండీ శ్రీనివాస్ గరిమెళ్ల



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాతృభాషలో ఆలోచించి, వ్యక్తీకరించే విద్యార్థులే సృజనాత్మకతకు మార్గదర్శకులని వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల అన్నారు. గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ), హైదరాబాద్ లో బుధవారం ప్రారంభమైన మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సు ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం, పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) లోని భారతీయ భాషాభి వృద్ధి, పోషణ పథకం (వానీ) ఆధ్వర్యంలో గీతం సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నా యి. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ%-%2020) దిశా నిర్దేశాల ప్రకారం, తెలుగులోనే కృత్రిమ మేధస్సు, ఐవోటీ, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ గరిమెళ్ల మాట్లాడుతూ.. మనం ఆంగ్లంలో మాత్రమే కలలు కనకూడదు. స్థానిక భాషల్లో కూడా ఆవిష్కరణ లు చేయాలి. మాతృభాషలో ఆలోచనలు లోతైన అర్థాన్ని, సృజనాత్మకతను కలిగి ఉంటాయి అని తెలిపారు. ఆవిష్కరణలకు మాతృభాషే పునాది కావాలని విద్యార్థులు, పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. భారతదేశం పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా ఎదుగుతోందని, ప్రస్తుత 180, 200 గిగావాట్ల సామర్థ్యం 2030 నాటికి 500 గిగావాట్లకు పెరగనుందని చెప్పారు. 2040 నాటికి దేశంలోని వాహనాలన్నీ స్థిరమైన శక్తితో నడిచే పరిస్థితి ఏర్పడుతుందని అంచనా వేశారు.సభాధ్యక్షత వహించిన ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి (డైరెక్టర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ%-%గీతం) మాట్లాడుతూ..ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు నిర్వహణకు గీతంను ఎంపిక చేసినందుకు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రత్యామ్నాయ ఇంధన రంగంలో దేశం సాధించిన పురోగతిని, గుజరాత్‌లో రూపుదిద్దుకుంటున్న ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటు ప్రాజెక్టును ప్రస్తావించారు. దక్షిణ కొరియా సహకారంతో గీతం నిర్వహిస్తున్న పవనశక్తి పరిశోధనల పురోగతిని వివరించారు. ముందుగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ మూడు రోజుల సదస్సు లక్ష్యాలను వివరించారు. సదస్సు సమన్వయకర్త డాక్టర్ హేమరాజు పొల్లాయి స్వాగతం పలికారు. సహసమన్వయకర్త డాక్టర్ మల్లేశ్వరి కరణం వందన సమర్పణ చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ప్రముఖ వక్తలు కీలకోపన్యాసాలు చేయనుండగా, పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పిస్తున్నారు.



## లింగంపల్లి పురవీధులలో ఆకట్టుకున్న స్వయం సేవకుల కవాతు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నగర్ స్వయంసేవకుల పథ సంచలన కార్యక్రమం వైభవంగా, స్ఫూర్తివంతంగా, కన్నులపండుగగా, పాల్గొన్నవారికే కాకుండా చూసేవారికి కూడా ఉత్సాహాన్నిచ్చే విధంగా జరిగింది. ముందుగా జరిగిన సమావేశంలో సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెల్లి, భాను ప్రకాశ్ తమ వక్త సందేశంలో భాగంగా మాట్లాడుతూ..హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడింది అన్నారు. సంఘ్ స్వయంసేవకులకు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణనిస్తుంది అన్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సమాజసేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చింది అన్నారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయి అన్నారు. తిరుమల పవిత్రత ఏడుకొండలు కాక రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన, రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాలవల్ల ఆగాయి అన్నారు. సంఘ పనిని సమాజమంతాకలిసి వేగంగా ముందుకు తీసుకువెళ్లి భారతదేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ విభాగ్ సహకార్యవాహ్ నారాయణ మూర్తి కూడా పాల్గొన్నారు. తరువాత గణవేష్ (యూనిఫాం) ధరించిన స్వయంసేవక్ లు అందరూ కాళ్ళు, చేతులు ఒకేసారి, ఒకే విధంగా కదుపుతూ సైనిక కవాతులాగా మనోహరంగా పథసంచలన చేస్తూ, గుల్మోహర్ చౌరస్తా నుండి ప్రారంభము అయి ప్రశాంతి నగర్, బాపునగర్, గోపీనగర్, నెహ్రూనగర్ , ఆదర్శనగర్ బస్తీ వీధులలో సంచరించారు. సంఘ ఘోష్ (ఆర్ఎస్ఎస్ మ్యూజికల్ బాండ్) లయబద్ధంగా వాదన చేస్తూ పథసంచలనకి అత్యంత ఉత్సాహం ఇచ్చింది. పరమపవిత్ర భగవాధ్వజాన్ని పుష్పాలంకృతమైన వాహనంలో తెచ్చారు. బస్తీవాసులు పూలుచల్లి అడుగడుగునా స్వాగతం పలికారు.

# అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో స్ట్రీట్ లైటింగ్ సదుపాయాల విస్తరణ

-ప్రజల భద్రతకు ప్రాధాన్యం

మాజీ చైర్మన్ తుమ్మల..పాండురంగారెడ్డి

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పిఎన్ఆర్ ప్రధాన రహదారిపై స్థానికుల డిమాండ్ మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. రాత్రి వేళ ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు సునాయా సంగా సంచరించడానికి, రహదారి ప్రమాదాలు తగ్గించడానికి, భద్రతను పెంపొందించడానికి ఈ స్ట్రీట్ లైట్లు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు నుండి చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు తల్లారి రాములు, కొల్లూరు యాదగిరి, స్థానిక అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్న నాయకులు, కాలనీవాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ..అమీన్ పూర్ అభివృద్ధి కోసం మేము చేపట్టిన ప్రతి పనీ ప్రజల అవసరాలకే అనుగుణంగా ఉంటుంది. ప్రజలకు సౌకర్యాలు అందించడం, భద్రత కల్పించడం మా కర్తవ్యం. పిఎన్ఆర్ ప్రధాన రహదారిపై స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు కావడంతో రాత్రి వేళ ప్రయాణం మరింత సులభం అవుతుంది. భవిష్యత్తులో కూడా ప్రజల అభివృద్ధి కోసం సేవలు కొనసాగిస్తాం అని తెలిపారు. స్థానిక నివాసులు మాట్లాడుతూ..పూర్వం రాత్రి వేళ ఈ రహదారిపై వెలుతురు లేకపోవడంతో ప్రయాణంలో ఇబ్బందులు, ప్రమాదాల ప్రమాదం ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు కావడంతో భద్రత పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

-జిన్నారం మాజీ ఎంపీపీ..రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిన్నారం మున్సిపాలిటీలోని ఊట్ల, జిన్నారం గ్రామాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సతీష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా పాలనలో రైతులకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రైతులు దళారుల వ్యవస్థకు దూరంగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు రూ.500 బోనస్‌తో మంచి లాభాలు అందేలా చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రైతే రాజు, రైతే తెలంగాణ వెన్నుముక అన్న సిద్ధాంతాన్ని నిలబెట్టే ప్రభుత్వం ఇదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ తో పాటు వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షుడు కలాలీ రాజు గౌడ్, ఊట్ల మాజీ సర్పంచ్ శివరాజు, ఉప సర్పంచ్ జింకల రవి, పూజారి కృష్ణ మహేందర్ రెడ్డి, పల్నాటి భాస్కర్, యనగండ్ల నరేందర్, గంగు రాజు, సీతారాం, నర్సిమా, దుర్గేష్, బాల్‌రెడ్డి, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## జీవితంలో క్రీడలది కీలక భూమిక..ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్‌గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో స్పోర్ట్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో గస్టో-2025-26 అంతర్, విశ్వవిద్యాలయ, అంతర్, కళాశాల క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలయన్స్ బోర్డు డైరెక్టర్, గ్లోబల్ కమ్యూనిటీ హెల్త్ టెక్నికల్ హెడ్ ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి క్రీడలు వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత, శ్రేయస్సు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆట ఉద్యోగం కోసం కాదు, వినోదం, ఉత్తేజం, పునర్జీవనం కోసం అని ఆయన విద్యార్థులను ప్రేరేపించారు. విద్యతో పాటు పాఠ్యేతర కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల మేధస్సు, జ్ఞాపకశక్తి, ఉపాధి అవకాశాలు మెరుగ వుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, డీవీవీఎస్ఆర్ వర్మ, అంబికా ఫిలిప్, డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డిని సత్కరించారు. గస్టో పోటీలలో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, బాస్కెట్‌బాల్ వంటి క్రీడలు జరుగుతున్నాయి.సిద్ధార్థ, ఎంజీఐటీ, భవన్స్ లయోలా, వీఎన్ఆర్ వీజేఐటీ, కేఎల్ యూ, గీతం వంటి ప్రముఖ సంస్థల జట్లు పోటీపడుతున్నాయి. ఈ మూడు రోజుల క్రీడా మహోత్సవం నైపుణ్యం, సంకల్పం, క్రీడాస్ఫూర్తి ప్రతీకగా నిలుస్తుంది.



## పొంగి పొర్లుతున్న డ్రైనేజీతో ప్రజల అవస్థలు

-జల మండలి అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలి

-తవ్విన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

-ఉన్నతాధికారులతో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ సమీక్ష





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై హైదర్ నగర్ లోని జలమండలి కార్యాలయంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఆపరేషన్స్ డైరెక్టర్ పీవీ శ్రీధర్, సీజీఎం నారాయణ, జనరల్ మేనేజర్లు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, హరిశంకర్, కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులతో పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ..అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని, ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లిప్తతను వీడాలని, ప్రజల నుండి వచ్చిన సమస్యల పై తక్షణమే స్పందించాలని చెప్పారు. జిహెచ్ఎంసి, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనుల స్థితిగతుల ను పర్యవేక్షించాలని తెలిపారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తాగునీటి పైపులైన్, డ్రైనేజి పైపులై వేసేటప్పుడు తవ్విన రోడ్లకు వెంటనే మరమ్మత్తు లు చేయాలని చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మంచినీటి సరఫరా వ్యవస్థను సరిగ్గా నిర్వహించాలని సూచించారు. డ్రైనేజీ పొంగిపొర్లుతూ కాలనీలలో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రని, సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి డీజీఎంలు నారాయణ, నాగప్రియ, శరత్ రెడ్డి, నరేందర్, మేనేజర్లు హాజరయ్యారు. సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, మంత్రిప్రగడ సత్య నారాయణ, ఎండి ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## : మాకు వర్షం అడ్డంకి కాదు.. ప్రజల ఆశీర్వాదమే మా బలం..

బిఎడతెరిపి లేని వర్షం కూడా అడ్డు కాలేదు..

ప్రజల మనసు గెలుచుకున్న నవీన్ యాదవ్



.హైదరాబాద్ అక్టోబర్ 29 :(లోకల్ గైడ్ ప్రతినిధి) సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ, ఇమామ్‌గూడ.. అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఈరోజు కుండపోత వర్షం కురుస్తున్నా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ . ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల మధ్యకు వెళ్లారు..గొడుగు లేకుండా వర్షంలో తడుస్తూ ప్రతి ఇంటి వద్దకు చేరి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి, వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు తెలుసుకున్నారు.. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపైన ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పడాలని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ ఇన్చార్జి భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి .. తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ .. కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్ .. రియాజ్ .. జయరాం .. గొంటి సాయి యాదవ్ . స్థానిక నాయకులు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. మహిళలు.. కార్యకర్తలు.. తదితరులు..పాల్గొన్నారు.



## భారీ వర్షాలు కురవటంతో నష్టపోయిన రైతన్నలు పత్తి. మొక్కజొన్న. వరి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

బిజెపి సీనియర్ నాయకులు పసుల నరసింహ యాదవ్



లోకల్ గైడ్ కేశంపేట:అధిక వర్షాలవల్ల నష్టపోయిన పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు పసుల నరసింహ యాదవ్ అన్నారు.షాద్నగర్ నియోజకవర్గం పత్తి రైతులని అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న పత్తి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి నష్టపోయిన పంటని పరిశీలించి ఆ రైతులను గుర్తించి ప్రభుత్వ సహాయం వచ్చే విధంగా చూడాలని కోరుతున్నాము.రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాల వల్ల పత్తి పంటలు యాభై శాతం దెబ్బ తిన్న కూడ ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడ పంటలను పరామర్శించలేదు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పత్తి రైతులను ఆదుకొని ఎకరానికి 50 వేల రూపాయలను నష్ట పరిహారం అందించాలని అన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంటేషన్ చేసినుంటే రైతులకు మేలు జరిగేది అని అన్నారు.ఇకనైనా అధికార పార్టీ నాయకులు,అధికారులు కళ్ళు తెరిచి గ్రామాల్లో పర్యటించి రైతులకు భరోసా కల్పించవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.

## పకడ్బందీగా వరి కొనుగోలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం లోకేశ్వరం మండలంలోని హవర్గా గ్రామంలో పీఏసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. టెంట్, త్రాగునీటి వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు, వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి, పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపరిచి, తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, టోల్ ఫ్రీ నంబర్ 9182958858 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి సి ఓ నర్సయ్య, జిల్లా పౌర సరఫరా అధికారి రాజేందర్, పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, తహసీల్దార్ భోజన్న, ఎం పి డి ఓ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే, వరద వలన దెబ్బ తిన్న పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ చందు జాదవ్, ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి .అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం : లోకల్ గైడ్ :ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించిన అదనపుకలెక్టర్ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూరేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెం కు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని

ఖమ్మం జిల్లా లోకల్ గైడ్ :విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాస చారి గారుస్పష్టం చేశారు . భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి విద్యుత్ వినియోగదారులందరు అత్యంత అప్రమత్తతతో ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు .

**విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు:**

1)వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, మీటర్లు, ప్లగ్‌లు లేదా వైర్లు తాకకండి. 2)ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్‌మన్‌కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం ఇవ్వండి. 3)తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి. 4)పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలి . 5)పొలాల్లో లేదా బోర్‌వెల్‌ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకండి. 6)విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించండి. 7)వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకకండి

## కేసీఆర్ చేసిన అభివృద్ధితో సునీతమ్మనే గెలుస్తుంది ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం

పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గెల్పిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంట్టింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి సునీత గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోడ్ షో

షాద్ నగర్ బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్

తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్

ముఖ్య నాయకుల కేటీఆర్ రోడ్ షో సన్నాహక సమావేశం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నవంబర్ నెల ఒకటవ తేదిన రహమత్ నగర్ డివిజన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నేపథ్యంలో ఈ రోజు తెలంగాణ భవన్ లో డివిజన్ ఇంఛార్జీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే లు వినయ్ భాస్కర్, బాల్క సుమన్, మర్రి జనార్దన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కోరుకంటి చందర్, జాన్సన్ నాయక్ తదితరులతో కలిసి షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపే లక్ష్యంగా కేటీఆర్ రోడ్ షో ఉంటుందని, దానికి అనుసరించాల్సిన విధివిధానాలు, వ్యూహాలపై చర్చించడం జరిగిందని అన్నారు.

## తాజా వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంట.

- చేతికొచ్చిన పంట పాడవడంతో రైతు కళ్ళలో దుఃఖం.

- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి.



లోకల్ గైడ్/ తాండూర్ :తాజా వర్షాలకు పెద్దేముల్ మండల వ్యాప్తంగా దెబ్బతిన్న పత్తి పంట. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చేతికి వచ్చిన పత్తి పంట పూర్తిగా పాడవడంతో రైతులు దుఃఖ సంద్రంలో మునిగిపోయారు.మండల పరిధిలోని పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు బుద్ధారం, ఘాజీపూర్, కందనెల్లి, మంబాపూర్, గోపాల్పూర్, నాగుల పల్లి, గొట్లపల్లి, ఇందూర్, మారెపల్లి పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షాలు పత్తి రైతులకు మరోసారి కన్నీరు మిగిల్చింది. ముఖ్యంగా కంది, మినుము, పెసర, వరి తదితర పంటలను కాదని రైతులు పత్తి సాగు వైపు మొగ్గు చూపారు. గత పది సంవత్సరాలుగా పత్తిలో అధిక దిగుబడులు... లాభాలు రావడంతో చాలామంది రైతులు ఇతర పంటలను కాదని పత్తి పంట సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గత రెండు మూడు రోజుల నుంచి మండల వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు పొలాల్లో నీరు నిలవడంతో, కోతదశకొచ్చిన పత్తి పంట పూర్తిగా తడిసి ముద్దయింది. చెట్టుకున్న కాయలు నల్లగా మారి నేల రాలిపోయాయి. దీంతో పత్తి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.ఇప్పటికే ఎరువులు, కూలీలకు భారీ ఖర్చు పెట్టిన రైతులకు నష్టపోవడం తప్ప మరో దారి కనిపించడం లేదు.

**తేమ శాతంతో రైతులకు తప్పని తిప్పలు!**

మండలంలో వర్షాలు విస్తారంగా కురుస్తూ... ఆకాశం మేఘావృతమైంది. ఎప్పుడు వర్షం కురుస్తుంది నాని రైతులను ఆందోళన గురిచేస్తుంది. ఇదిలా ఉంటే చేతికొచ్చిన పంటను సేకరించిన తర్వాత తేమ శాతం రైతులకు తలనొప్పిగా మారింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిబంధనల ప్రకారం పత్తి రైతులకు మద్దతు ధర రావాలంటే పత్తిలో తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉండాలి. ప్రస్తుతం ఆ పరిస్థితి అయితే కనిపించడం లేదు. అతి భారీ వర్షాలకు తడిసి ముద్దయిన పత్తిలో అధిక తేమ శాతం వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పత్తి ఆరరబెట్టి తీసుకెళ్దామంటే వాతావరణం పూర్తిగా చల్లబడిపోయిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసీ నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సహాయం అందించాలని మండలంలోని పత్తి రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# ప్రమాధకరంగా ప్రధాన రహదారి.

- కొద్దిపాటి వర్షానికే రహదారిపై నీరు.- ఎటు చూసినా గుంతల మయంగా రహదారి.- బుద్ధారం వాగు సమీపంలో పొంచి ఉన్న ప్రమాదం.- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ సంగారెడ్డి ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. గత రెండు రోజులు నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు రహదారి పైన ఏర్పడి గుంతల్లో నీరు నిలిచి, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుంది. ముఖ్యంగా పెద్దేముల్ నుంచి తాండూర్ వెళ్లే మార్గంలో బుద్దారం వాగు సమీపంలో రహదారి పైన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు అశాంతిని కలిగిస్తుంది. వర్షాల కారణంగా రహదారి పైన నీరు నిలిచి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. ఆదమరిచి వెళితే గనక ద్విచక్ర వాహనాలు బోల్తా పడి తీవ్ర ప్రాణనాష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని పలువురు వాపోతున్నారు. ఆర్అండ్ బి శాఖ అధికారులు స్పందించి తక్షణమే రహదారి పైన ఏర్పడిన గుంతలను పూడ్చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నాయకుల జోరు ప్రచారం.

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం.

- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఓటర్ల వద్దకు నాయకులు.

- స్థానిక సమస్యల పరిష్కారానికై ఓటర్లకు భరోసా.



లోకల్ గైడ్/తాండూర్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల వేడి చెలరేగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ ఉత్సాహంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో తాండూర్ ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం యాదగిరి నగర్, వెంగళరావు నగర్ బూత్ నెంబర్143లో గల ఇళ్ల వద్దకు వెళ్లి ఓటర్లను కలుస్తూ, పార్టీ విజయానికి ప్రజల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక అభ్యర్థి నవీన్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు నిజమైన సేవలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రాంతం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు, పార్టీకి అవకాశం ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రచారాన్ని విస్తృత స్థాయికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.ప్రచారంలో పెద్ద సంఖ్యలోతాండూర్ నాయకులు మార్కెట్ కమిట్ చైర్మన్ బాల్రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, టీపీసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ రియాజ్, మండల అధ్యక్షుడు గోపాల్,బంధ్యయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్, కార్యకర్తల, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ ఎంక్వయిరీ చేసి సీఎం మీద చర్యలు తీసుకోవాలి

తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లాలో బుధవారం తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ నిన్న యూసఫ్ గూడ లో సీఎం రేవంత్ రెడ్డి తెలిసి కావాలని రాజ్యాంగ ఉల్లంఘనకు ఎన్నికల కమిషన్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించాడుసీఎం హెూదాలో ఉన్న వ్యక్తి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్నాయని తెలిసి కూడా సన్మానం పేరిట యూసఫ్ గూడాలో దిగజారుడు మాటలు మాట్లాడారు.ఉప ఎన్నిక జరిగే నియోజకవర్గంలోనే యూసఫ్ గుడ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆఫ్ కండక్ట్ ఉల్లంగన జరిగింది అన్నారు.ఏ సర్వేలు చూసిన కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలవుతుంది కాబట్టి ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని భారీ సభ ఏర్పాటు చేశారు.ఎలక్షన్ కమిషన్ గౌరవాన్ని ప్రతిష్టను భంగపరిచే విధంగా నిన్నటి కార్యక్రమం జరిగినందున ఎలక్షన్ కమిషన్ ఎంక్వయిరీ చేసి సీఎం మీద చర్యలు తీసుకోవాలి అన్నారు.మేము ఈరోజు ఇదే అంశంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళుతున్నాము ఈ నెల 30,31 నవంబర్ 4,5 తేదీల్లో సీఎం అధికారికంగా ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వార్తలు వస్తున్నాయి ప్రచారానికి ముందే సభల్లో మాట్లాడి ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కాడునిన్నటి కార్యక్రమంలో సినీ కార్మికుల పిల్లల కోసం నర్సరీ నుండి 12 వ తరగతి వరకు కార్పొరేట్ విద్యను అందిస్తామని అదేవిధంగా అధికారులను కూడా ఆదేశించాడు మూడు , నాలుగు ఎకరాల స్థలాన్ని స్కూల్ కోసం చూడండి అని ఆదేశించారు కానీ రాష్ట్రంలో గురుకుల విద్యార్థులు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో అందరికీ తెలుసునమ్మించడం , వంచించడం , ద్రోహం చేయడం రేవంత్ రెడ్డి నైజం,హైదరాబాద్ కి హాలీవుడ్ ని తీసుకొస్తా అని అన్నాడు హాలీవుడ్ స్థాయి ఎక్కడ రేవంత్ రెడ్డి స్థాయి ఎక్కడఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి యూనివర్సిటీని ఆక్స్ఫర్డ్ స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ లాగా ,చేస్తా అని అన్నాడుమాటల మనిషె కానీ చేతలు లేవు అని ఎద్దేవ చేశారు.

# సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేరాలని

-ప్రార్థించిన, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద సందర్భంలో ఆయన కుటుంబానికి పరామర్శ తెలపడానికి ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు సత్యనారాయణరావు చిత్రపటానికి పుష్పగుచ్చాలు అర్పించి ఘన నివాళులు తెలిపారు. తండ్రి మృతితో తీవ్ర దుఃఖంలో ఉన్న హరీష్ రావుకి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కలిగించాలని, సత్య నారాయణరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. సత్యనారాయణరావు సాదాసీదా జీవనశైలితో ప్రజలందరికీ ఆదర్శ ప్రాయులు. ఆయన తనయుడు హరీష్ రావు రాష్ట్ర రాజకీయాలలో విశేష సేవలందిస్తున్నారు. అలాంటి కుటుంబ పెద్దను కోల్పోవడం అత్యంత బాధాకరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు తమ తండ్రి మరణంపై సానుభూతి తెలియజేసినందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# హిందూ దేవాలయం ఉగ్ర మైసమ్మ తల్లీ గుడిని తొలగించలనీ కుట్ర

- మోమిన్ పెట్ మండలం ఎన్కతల లోని ఉగ్ర మైసమ్మ గుడిని తొలగించే ప్రయత్నం

- అడ్డుకున్న గ్రామస్థులు 400సంవత్సరాలు కల్గినా చరిత్ర

- మాదిగోని గుట్టపైన అన్నాటి మా తాతలు జీవనం

- దళితుల భూమిని లాకొని కంపినీ పేరుతో మోసం దళితులకు సేంట్ భూమి కూడా లేదు



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:మోమిన్ పెట్ మండలం ఎన్కతల గ్రామం మాదిగల గుట్ట పైన సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన మైసమ్మ తల్లి గుడి ని అభివృద్ధి పేరుతో తొలగింపు ప్రయత్నం చేశారు మా అన్నాటి తాతలుగుట్టపైన జీవనం సాగించారు. గుట్ట కింద ఉన్నా బావిలో నీటిని వంట వాడుకున్నారు. మాకు గుడికి 11ఎకరాలు కేటాయించాలి గ్రామ ప్రజలందరూ డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమానికి నిరసనగా యావత్ హిందూ సమాజం కదిలి వచ్చి అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి గుడికి న్యాయం చేయవలసిందిగా తీర్మానం చేసారు. జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ కుప్పుల రాజశేఖర్ రెడ్డి అక్కడ ఉన్న హిందూ భక్తుల మనోభావాలను గౌరవించి న్యాయం చేయాలని అప్పటివరకు ఎటువంటి పనులు చేపట్ట రాదని హెచ్చరించారు.ఈ విషయంలో అక్కడి ఇండస్ట్రీ కాంట్రాక్టర్లతో మాట్లాడి గుడికి సంబంధించిన విషయాన్ని ఎటువంటి నష్టం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవి, కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, ఆఫీస్ సెక్రటరీ విజయలక్ష్మి ఎన్కతల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):భారీ వర్షాలకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్






పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ముత్తంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ దల్జీత్ సింగ్, సెక్రటరీ బసవరాజ్, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ రాజు సింఘాని, మాస్టర్ మాన్ ఒలంపిక్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతినిధులు, సీఎస్కే ఐపీఎల్ సీనియర్ కోచ్ షేక్ ఖాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..క్రీడలు జీవితంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయని, అవి విద్యార్థుల్లో జట్టు భావన, క్రమశిక్షణ, ఓర్పు వంటి విలువలను పెంపొందిస్తాయ ని తెలిపారు. క్రికెట్ వంటి ఆటలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతా యని పేర్కొన్నారు. అనంతరం ఒలంపిక్ జ్యోతిని వెలిగించి, విద్యార్థులతో కలిసి అతిథులు క్రికెట్ ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి......



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, లింగాల ఘనపూర్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యువకుల విరోచిత పోరాటం.

## - నదిలో కొట్టుకొచ్చిన వ్యక్తికి ప్రాణం పోసిన యోధులు.

- తాండూర్ మండలంలో ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ మండల పరిధిలోని వీరిశెట్టిపల్లి గ్రామానికి చెందిన హరి,శ్రావణ్... ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడడంలో విరోచిత పోరాటం చేశారు. గ్రామస్తులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... యాలాల్ మండల పరిధిలోని అగ్గనూరు గ్రామానికి చెందిన నర్సయ్య అనే వ్యక్తి కాగ్నానదిలో కొట్టుకుంటూ వచ్చాడు. ఈ క్రమంలో వీరిశెట్టిపల్లి గ్రామ సమీపంలోని చెక్ డ్యాం వద్ద చేతులెత్తి మునుగుతూ..తేలుతూ పైకి కనిపించడంతో, గ్రామస్తులు వెంటనే అప్రమత్తం అయ్యారు.ఈ నేపథ్యంలో వీరిశెట్టిపల్లి గ్రామానికి చెందిన హరి, శ్రావణ్ అనే ఇద్దరు యువకులు నదిలోకి దూకి అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. స్థానికుల సహాయంతో వాగులోకి తాడు విసిరి.. నర్సయ్యను ఒడ్డుకు చేర్చారు.కాగా వైద్యం నిమిత్తం వెంటనే అతన్ని 108కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రస్తుతం నర్సయ్యకు ఎలాంటి ప్రాణాపాయం లేదని, ఆరోగ్యంగానే ఉన్నాడని వైద్యులు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తులు చేసిన సాహసానికి పలువురు అభినందనలు తెలిపారు.

# వర్షాన్ని లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం నవీన్ యాదవ్ గెలుపు కోసం పిలుపునిచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో, భారీ వర్షం కురుస్తున్నా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచార యంత్రాంగం ఉత్సాహంగా సాగుతోంది. ఈ క్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,వర్షాన్ని లెక్కచేయకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.స్థానిక మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు ప్రాంతీయ నాయకులతో కలిసి యశస్విని రెడ్డి ప్రజలను కలుస్తూ, చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ అన్న మాత్రమే. ఆయన యువ నాయకుడు, ప్రజలకు చేరువైన వ్యక్తి. కాబట్టి ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్న కి వేసి, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను అని పిలుపునిచ్చారు. వర్షం, కష్టాలు, పరిస్థితులు ఏవైనా ఉన్నా కాంగ్రెస్ కార్యకర్తలు వెనుదిరగడం లేదు. ఇది ప్రజా విశ్వాసానికి నిదర్శనం. ప్రజలు ఈ సారి నవీన్ యాదవ్ కి స్పష్టమైన మద్దతు ఇవ్వబోతున్నారు అని అన్నారు.ప్రచార కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని నినాదాలతో ప్రజల్లో ఉత్సాహం నింపారు.

# సిజెఐ గవాయ్ పై దాడికి నిరసనగా... నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన.

విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపుచర్య.

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం

రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులే.

న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గెట్)భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారని ,కేసులు పెట్టలేదని ,న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదని ,మానవ హక్కుల కమిషన్ స్పందించలేదంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని,చట్టాలకు విలువ ఇవ్వడం లేదు కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరని తెలిపారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రియాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రియాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎమ్మేస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు మల్లేపాక వెంకన్న, సీనియర్ నాయకులు మేడి శంకర్ మాదిగ, కొమిరే స్వామి మాదిగ, కూరపాటి కమలమ్మ మాదిగ, పోలే యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు..

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
గురువారం -30- అక్టోబర్,- 2025

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో
# కొడకండ్ల నాయకుల ఉత్సాహం
వర్షాన్నీ లెక్కచేయని కాంగ్రెస్ శ్రేణులు



కొడకండ్ల (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారం కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకుల తో ఉత్సాహంగా కొనసాగుతోంది. బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే బోరబండ ఇన్‌చార్జి మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కొడకండ్ల మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా తదితరులు భారీ వర్షాన్ని లెక్కచేయకుండా ఎమ్మెల్యే యశస్వినితో ఓటర్ల మద్దతు కోరుతూ శ్రద్ధగా ప్రచారం నిర్వహించారు.భారీ వర్షాలు, మోకాళ్ల లోతు నీరు ఉన్నా లెక్కచేయకుండా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి, అపార్ట్ మెంట్ లలో పర్యటిస్తూ ఓటర్ల తో మమేకమవుతూ "కాంగ్రెస్ గెలుపే ప్రజల అభివృద్ధికి మలుపు " అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజల సంక్షేమం, హైదరాబాద్ అభివృద్ధి మా ముఖ్య లక్ష్యమన్నారు.జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాం. రోడ్లు, డ్రైనేజ్, మైనార్టీ సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలపై ప్రాధాన్యతనిస్తామన్నారు. సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఓటర్ల ఆశలు నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు.జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తు కు ఓటు వేసి విజయం సాధింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రచారంలో కార్యక్రమంలో కొడకండ్ల మండలం నాయకులు రవీందర్,ఎన్నం శ్రీనివాస్, పసునూరి మధుసూదన్, అందెయాకయ్య ,పొడిశెట్టి వెంకన్న,తండ రమేష్ ,బొమ్మెర బోయిన శివకుమార్ యాదవ్, దూదిమెట్ల యాకేష్ యాదవ్, ముసురం మనోహర్, నేత స్థానిక ఓటర్లతో పాటు నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుమారుని
## రిసెప్షన్ కి హాజరైన బి ఆర్ ఎస్ నాయకులు




తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తూర్పాటి చిన్న అంజయ్య యాదమ్మల కుమారుడు సమ్మాన్ దీప్తి ల రిసెప్షన్ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మంగళపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్, తొర్రూర్ మండల పార్టీ పరిశీలకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరాం సుధీర్ కు మార్, మండల సినియర్ నాయకులు పులిపాటి సోమలింగం,మాజీ ఎంపిటిసి, షేక్ అంకుష్,మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు, మండల సీనియర్ నాయకులు మాచర్ల వెంకన్న, పులి వెంకన్న,మాచర్ల వీరేష్, జాటోత్ రమేష్,బోడ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## మొంథ తుఫాన్
## తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగాఉండాలి




తొర్రూర్ (లోకల్ గైడ్)రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న మొంథ తుఫాన్ తీవ్రత దృష్ట్యా మండల ప్రజలు ఎవరు బయటికి రావద్దని అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో గిరీధర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి చెరువులను జిపిఓలు,పోలీస్ వారితో కలిసి పరిశీలించామని కంటాయపాలెం, గుర్తూరు పోయే రోడ్డు వద్ద భారీ కేడులు ఏర్పాటు చేశామని అన్నారు. గుర్తూరు నుండి సోమారం వెళ్లే ఈదుల వాగును పరిశీలించడం జరిగిందని, ప్రస్తుతానికైతే ఇప్పుడు కురిసే వర్షానికి కొద్దిగా నీరు ప్రవహిస్తుందని, ప్రతి గ్రామంలో కూడా జిపిఓ లు అందుబాటులో ఉన్నారని తెలిపారు.ఎటువంటి ఆస్తి నష్టం కాని, వివిధ కారణాల సమస్యలు ఏమైనా అత్యవసరంగా ఉంటే ఇట్టి సమాచారం తాసిల్దార్,గిరిదావర్ లకు తెలియ పరచాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అన్ని గ్రామాల జిపిఓ లకి ఆదేశాలు జారి చేసామని తహసిల్దార్ తెలిపారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్సై జి.ఉపేందర్



తొర్రూరు(లోకల్ గైడ్)మొంథ తుఫాన్ తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భాగంగా తొర్రూరు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవసరమైతే తప్ప ప్రజలెవరు కూడా బయటికి రావద్దని,పొంగి పొర్లుతూ ప్రవహించే జలపాతాలు చెరువులు, కుంటలు కెనాల్ కాలువల వద్దకు వెళ్ళవద్దని,మత్తడి వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని,రోడ్డుపై వెళ్లేటప్పుడు గుంతలను గమనించి క్షేమంగా వెళ్లాలని మీ రక్షణే మా బాధ్యత అని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని12వ వార్డులో బుధవారం మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం ఆయన పూర్తి సహాయ సహకారాలతో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని12వవార్డు కాల్ టెక్స్ లోని ఫారూక్ ఇంటినుండి బొమ్మ శ్రీనివాస్ ఇంటి వరకు1లక్ష 60వేలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బస్తివాసులు నెల్లి సమ్మయ్య,ఈగ నర్సయ్య,ఉప్పుల శంకర్,దుంద్ర రవి కుమార్,బంక కుమార్,సౌందర్ రాజన్,బొమ్మ శ్రీనివాస్,తాటికొండ రమేష్,కొండపల్కల శ్రీనివాస్,వెంకటేష్,మహిళలు పనస హారతి,భాగ్యలక్ష్మి,వర్క్ ఇన్స్ స్పెక్టర్ వెంకటేష్,కాంట్రాక్టర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల
బాధితులకు సత్వర

న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




నిర్మల్ : లోకల్ గైడ్ :నినిర్మల్ జిల్లా భైంసాలో బుదువారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎనిమిది మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించగా,సుమారు 246యూనిట్ లు సేకరించారు.బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో నిర్వహించిన ఈ మెగా రక్త దాన శిబిరంలో పోలీసు అధికారులు సిబ్బంది స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సబ్ డివిజన్ పోలీస్ యంత్రాంగం,బెల్లంపల్లి చుట్టుపక్కల గ్రామాల యువకులను,ప్రజలను ప్రోత్సహించి రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు.ఏసీపీ రవికుమార్,పట్టణ సిఐ కె శ్రీనివాసరావు,రూరల్ సిఐ హనూక్,ఎస్సైలు సిబ్బంది,చుట్టుపక్కల గ్రామాల నుండి యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.సుమారుగా 246యూనిట్ల రక్తదానం చేయడం ద్వారా రామగుండం కమిషనరేట్ లోనే అత్యధికంగా రక్తదాతలను సేకరించిన ఘనత బెల్లంపల్లి సబ్ డివిజన్ కు దక్కింది.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,తాండూర్ సిఐ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అధికారులకు
-ఆదేశాలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని, నిర్దేశించిన గడువులోగా ప్రజల ఉపయోగానికి అందుబాటు లోకి తీసుకురావాలని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులు ఆదేశించారు. పఠాన్ చేరు డివిజన్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మిషన్ భగీరథ, చెరువుల సుందరీ కరణ, రహదారుల నిర్మాణం, మున్సిపల్ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ పంపిణీ వ్యవస్థలో తలెత్తుతున్న ఆటంకాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 6.80 కోట్ల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పఠాన్ చేరు, గుమ్మడిదల మండలాల గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు నిధుల ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సాకి చెరువు, రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిధుల కొరత తలెత్తితే ప్రభుత్వం, సిఎస్ఆర్ నిధుల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమయానికి పనులు పూర్తిచేయాలని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రజలకు
## నెస్లే సంస్థ నుంచి నిత్యావసర కిట్ల అందజేత




నిర్మల్ : లోకల్ గైడ్ :భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు సాయంగా నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను నెస్లే సంస్థ తరపున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అందజేశారు.జిల్లాలో వరదల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశంతో నెస్లే సంస్థ మొత్తం 600 నిత్యావసర సరుకుల కిట్లను అందజేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్లు వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన నెస్లే సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెస్లే సంస్థ మేనేజర్ వసీం అహ్మద్, బోస్కో నెట్ ప్రతినిధి సత్యనారాయణ, ధపాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల ఎస్ఎఫ్ఐ
## బందుకు డివైఎఫ్ఐ మద్దతు...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉన్నాయని,వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర వ్యాప్త కళాశాలల బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని నాయకులు చాపిడి పురుషోత్తం తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్,డిగ్రీ,పీజీ,ఇంజనీరింగ్,ఫార్మసీ,బిఎడ్ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉండటంతో పేద విద్యార్థులు పై చదువులు చదవలేక పోతున్నారని అన్నారు.ఫీజుల ద్వారానే పేద విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని అలాంటి పెద విద్యార్థులకు నేడు పెండింగ్లో ఉన్న ఫీజులు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.దాదాపు 1200కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి దొంగ్రే గజానంద్,ఉపాధ్యక్షులు చల్లూరీ క్రిష్ణ,అశోక్,నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వీడి
## అవయవ దానానికి ముందుకు రావాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద జనహిత అన్నపూర్ణ 369వ సారి నేత్రదాత కీర్తిశేషులు డోలి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు ప్రజలందరు అపోహలు వీడి నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.నేత్ర దాత కీర్తిశేషులు డోలి కృష్ణమూర్తి స్ఫూర్తితో బెల్లంపల్లి ప్రాంతంలో మరికొందరు నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని కోరారు.జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు యాచకులు,నిరుపేదలు,కూలీలు, చిరువ్యాపారులు,బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు డోలి సుష్మ,సుకుమార్ దంపతులు,జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య,నందిని ప్రసాద్,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య.
- పెద్దేముల్ మండలంలో ఘటన.



లోకల్ గైడ్/ తాండూర్: రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా హిందూ వాహిని సభ్యులు లక్ష్మణ్ (30) తాండూర్ రైల్వే స్టేషన్ పరిధిలో ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు.లక్ష్మణ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. లక్ష్మణ్ ఎప్పుడు అందరిని ఆప్యాయతగా పలకరించేవాడని ఆయన హఠాత్ మరణం అందరి హృదయాలను కలచి వేసిందన్నారు. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ
## అప్రమత్తంగా ఉండాలి..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయా



ఖమ్మం : లోకల్ గైడ్ :ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిహెచ్ఇఎల్ రామచంద్రాపురం, హైదరాబాద్‌లో
## -స్వచ్ఛతా ప్రత్యేక ప్రచారం 5.0 విజయవంతం




రామచంద్రపురం, (లోకల్ గైడ్ ప్రతినిధి): పరిశుభ్రతపై సంస్థ యొక్క బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తూ బిహెచ్ఇఎల్ రామచంద్రా పురంలో 2025 అక్టోబర్ 2 నుండి 31 వరకు స్వచ్ఛతా ప్రత్యేక ప్రచారం 5.0 విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా పలు శుభ్రతా కార్యక్రమాలు చేపాట్టారు. ప్రచార కాలంలో స్టాఫ్ క్యాంటీన్ ప్రాంతం, రికార్డ్ రూమ్, బాయిలర్ హౌస్ పరిసరాలు, దట్టమైన అడవి ప్రాంతాలు, కూరగాయల మార్కెట్ తదితర ప్లాంట్, టౌన్‌షిప్ ప్రాంతాలను గుర్తించి శుభ్రపరిచారు. చెత్త, వ్యర్థాలను తొలగించడం, వ్యూహాత్మక ప్రదేశాలలో బ్యానర్‌లు, డిజిటల్ డిస్‌ప్లేలు ఏర్పాటు చేయడం, సెల్ఫీ బూత్‌లను అమర్చడం, సింగిల్, యూజ్ ప్లాస్టిక్‌పై ఆడిట్ నిర్వహించడం వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా, శుభ్రత, హౌస్‌కీపింగ్, పర్యావరణ పరిరక్షణపై ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ సమగ్ర కార్యక్రమాలను హెచ్ఎస్ఈ విభాగం సమన్వయం చేసింది. ప్రచారంలో భాగంగా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఫ్యాక్టరీ సివిల్, టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల సమిష్టి కృషితో మొత్తం 85,925 చదరపు అడుగుల విస్తీర్ణం శుభ్రం చేసారు. అదనంగా, 600 భౌతిక ఫైళ్లు,140 డిజిటల్ ఫైళ్లు సమీక్షించి తొలగించారు. ఈ ప్రచారం ద్వారా ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత, ఉత్పాదకత, నైతికతలో గణనీయమైన మెరుగుదల చోటుచేసుకుంది. కార్యాలయ వాతావరణం పరిశుభ్రంగా ఉండడం వల్ల కార్యకలాపాల సామర్థ్యం పెరుగుతుంది అని అన్నారు.బిహెచ్ఇఎల్ ప్రతినిధులు తెలిపారు క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు నిర్వహించడం ద్వారా దీర్ఘకాలిక నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని, అలాగే క్రమబద్ధమైన మెరుగుదలతో ఈ పరిశుభ్రతను నిరంతరం కొనసాగించడానికి సంస్థ కట్టుబడి ఉందని నిర్వాహకులు అన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com
గురువారం -30- అక్టోబర్,- 2025

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన వరంగల్ ఎంపీ కావ్య

వరంగల్,హనుమకొండ జనగామ, భూపాలపల్లి

జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి,లోతట్టు ప్రాంత వాసులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి,రైతులకు పంట నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి,అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి,వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. మొంథా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల భద్రతపై అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు.జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్డు భద్రత తదితర శాఖల అధికారులతో ఎంపీ డాక్టర్ కావ్య టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ కావ్య మాట్లాడుతూ... ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న గ్రామాలు, కాలనీల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అనిఎంపీసూచించారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ చేపలు పట్టడానికి, నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని ఎంపీ ప్రజలను హెచ్చరించారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సహాయక బృందాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహారపదార్థాలు, వైద్య సాయం, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. అన్ని శాఖలసమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ తెలిపారు

# విత్తన పత్తి రైతులకు ఇబ్బంది లేకుండా కంపెనీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :విత్తన పత్తి పంటకు ధరలు, చెల్లింపు విషయంలో కంపెనీలు ఒప్పందం చేసుకున్న ప్రకారం వ్యవహరించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో విత్తన పత్తి సాగు చేస్తున్న రైతులకు ఆయా కంపెనీల పెండింగ్ చెల్లింపులు, ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలపై కంపెనీలు, సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది జిల్లాలో సుమారు 46 వేల ఎకరాల్లో 36,430 మంది రైతులు విత్తన పత్తి సాగు చేసినట్లు చెప్పారు. వీరికి దాదాపు రూ.261 కోట్ల బకాయిలు ఉన్నందున సాధ్యమైనంత తొందరగా చెల్లించేలా కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు. విత్తనపత్తి సాగు విషయంలో 2025 - 26 సంవత్సరానికి ఇంకా ఒప్పందం చేసుకోని కంపెనీలు నవంబర్ 10 లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గత 30 ఏళ్లుగా విత్తన పత్తి పంటకు ప్రఖ్యాతిగాంచిన జోగులాంబ గద్వాల జిల్లాలో కొంతకాలంగా ఒప్పందం, చెల్లింపుల విషయంలో సమస్యలు వస్తుండడం సరికాదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కంపెనీలు సహకరించకుంటే వారి లైసెన్స్ రద్దు చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్గనైజర్లు వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చెల్లింపులు, ఒప్పందం విషయంలో ఉన్న సమస్యలను ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కొన్ని కంపెనీలు ఏళ్ల తరబడిగా బకాయిలు చెల్లించడం లేదని, ఫలితంగా చిన్న ఆర్గనైజర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. నాలుగైదు కంపెనీలు చేసుకున్న ఒప్పందం కంటే తక్కువ ధరలు చెల్లిస్తున్నాయని, సకాలంలో చెల్లింపులు చేయడం లేదని విమర్శించారు. అనంతరం ఆయా కంపెనీల వారీగా గత సీజన్లో ఉన్న బకాయిలు, సాగు చేసిన విస్తీర్ణం వివరాలు, ఒప్పందం చేసుకోవడంలో ఉన్న సమస్యల గురించి క్షుణ్ణంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి, సీడ్ ఆర్గనైజర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, పలువులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం : మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**– రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి.**



గద్వాల/అలంపూర్, లోకల్ గైడ్ :పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, నాణ్యమైన విద్యను అందించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సూచించారు. బుధవారం అలంపూర్‌లోని అంగన్వాడీ కేంద్రం, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) ను, అనంతరం గద్వాలలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యతపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించటం ద్వారా తెలుసుకున్నారు. దేశ భవిష్యత్ పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని, వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల అభ్యాసం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలన్నారు. విద్యతో పాటు పిల్లలకు నైతిక విలువలు, సామాజిక అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అపర్ణ, ప్రేమలత అగర్వాల్, వందన, చందన, సరిత వచన్ కుమార్, అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి సునంద, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పవన్, డీసీపీఓ నరసింహ, సీడీపీఓ సుజాత, సీవీసీ చైర్మన్ సహదేవుడు, మెంబర్ శైలజ, తహసీల్దార్ మంజుల దేవి, ఎంఈఓ అశోక్, సూపర్వైజర్ నర్గీస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష

రేపు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

# సాంకేతికతపై ఉపాధ్యాయులకు అవగాహన అవసరం

- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతికతపై అవగాహన పెంచుకొని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా పాఠాలు బోధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల బాలభవన్ లో విద్యాశాఖకు సంబంధించిన పలు యాప్ లు, వివిధ పోర్టల్ ల గురించి జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఐ, ఇతర టెక్నాలజీని అందిపుచ్చుకో వడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ పనితీరు మెరుగుపడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా తమ విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రయోగ పూర్వకంగా, వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మన జిల్లా మెరుగైన స్థానాన్ని పొందేందుకు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రూపొందించినందున, దాని ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశించారు. తాను తరచు జిల్లాలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలను సందర్శిస్తున్నానని, విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలామంది విద్యార్థులు సరిగ్గా చదవలేక పోతున్నారని, వారికి అర్థమయ్యే రీతిలో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు ఉపయోగపడేలా పాఠ్యాంశాలు బోధించాలని, ఫలితంగా వారిలో నైపుణ్యాలు మెరుగు పడతాయన్నారు. మన రాష్ట్రం విద్యారంగంలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించేందుకు అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందో పరిశీలించేందుకు ప్రతి జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి త్వరలోనే విదేశాలకు పంపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడమే కాక వివిధ విద్యా శాఖ కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు బాధ్యతలు ఎక్కువగా ఉన్నప్పటికీ అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాపరంగా జోగులాంబ గద్వాల జిల్లా మెరుగైన స్థానంలో ఉండాలంటే ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. అలసత్వం వహించే వారిని ఉపేక్షించేది లేదని, శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రధానోపాధ్యాయుల హ్యాండ్బుకును కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు శాంతిరాజు, హంపయ్య, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిగిద్ద పాఠశాలకు రూ.10 కోట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” కృషి

ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం లోని ఎంతో చారిత్రాత్మకమైన మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా నిధులకు సంబంధించిన జీఓ జారీ చేశారు. పాఠశాల కొత్త భవన సముదాయం నిర్మాణానికి ఈ నిధులు కేటాయించారు. గత జనవరి 31న మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి గ్రామానికి విచ్చేసి స్వయంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసింది. బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, ఆచార్య హరగోపాల్, కీర్తిశేషులు మాజీ మంత్రి శ్రీనివాసరావు మాజీ గవర్నర్ సత్యనారాయణరెడ్డి లాంటివారు ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కావడం విశేషం. గ్రామస్తుల గ్రామ పెద్దల అభీష్టం మేరకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషితో పాఠశాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేశారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా వార్తా ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు..

# నవ్య కవిత్వ అభివ్యక్తి సంస్కర్త గుంటూరు శేషేంద్రశర్మ



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలుగు కవిత్వంలోఅనేక ప్రక్రియలలో రచనలు చేసినప్పటికీ వచన కవిత్వమే ఆయనకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిందనీ, నవ్య కవిత్వంలో గొప్ప సంస్కర్త గుంటూరు శేషేంద్రశర్మ అనీ ప్రముఖ సాహిత్యవిమర్శకులు జి.లక్ష్మీనరసయ్య వ్యాఖ్యానించారు. గుంటూరు శేషేంద్రశర్మ స్మారకోపన్యాసం లో భాగంగా కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జి.లక్ష్మీనరసయ్య ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించా రు. ఈ సమావేశానికి తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహిస్తూ గుంటూరు శేషేంద్రశర్మ ప్రతి రచనలోను సామాజిక అభ్యుదయ స్ఫూర్తి కనిపిస్తుందని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడానిక శేషేంద్ర శర్మ కవిత్వం రాశారని ఆయన అన్నారు. ప్రధాన వక్త జి.లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ..ఆయనకువచన కవిత్వం బాగా పేరుతెచ్చిందనీ, శేషేంద్ర అభివ్యక్తిలో, వస్తుశిల్పాలలో నవ్యతను తీసుకొచ్చిన వాడని తద్వారా తెలుగు కవితా సంస్కర్తగా సాహిత్యంలో నిలిచాడని, పదునైన అభివ్యక్తినీ శేషేంద్రశర్మ ప్రవేశపెట్టారని వివరించారు. శేషేంద్ర శర్మ శైలిని ఆయన తర్వాత వచ్చిన అనేకమంది అనుసరించారని ఆయన అన్నారు. సంస్కృత, ఆంధ్ర ఆంగ్ల భాషల్లో విశేషమైన పాండిత్యం ఉన్న శేషేంద్రశర్మ తనదైన ముద్రవేశారని తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్ , ఆచార్య వారిజారాణి, ఆచార్య వంగరి త్రివేణి, డాక్టర్ భూక్య తిరుపతి, డాక్టర్ బి.భుజంగ రెడ్డి, డాక్టర్ పి.విజయ కుమార్, డా.బాశెట్టి లత, డా.డి.విజయకుమారి, పరిశోధక విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైకిల్ రైడర్స్ తో జోష్ నింపిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు, చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్నారు,విరితో పాటు ఈ ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఉపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్,



హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని,సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపి లు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన

-నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు శివ సంతుల (24) కు ప్రత్యేక న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. 2023 సెప్టెంబర్ 10న తెల్లవారుజామున 17 ఏళ్ల బాలికను అపహరించి, లైంగికదాడి చేసినట్లు తేలడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. దర్యాప్తు అనంతరం పోక్సో చట్టం, ఐపిసి సెక్షన్లు 366-ఏ, 376(2)(ఎన్), ఎస్సీ, ఎస్టీ (పిఓఏ) చట్టం సెక్షన్ 3(2)(వి) కింద నిందితుడిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. దర్యాప్తు అధికారులైన ఇన్‌స్పెక్టర్ బి.జేమ్స్ బాబు, ఏసీపీ సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో సాక్ష్యాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. తీర్పు సందర్భంగా రాజేంద్రనగర్ లోని ప్రత్యేక న్యాయమూర్తి పి.అంజనేయులు నిందితుడికి అత్యాచారం కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేలు జరిమానా విధించారు. అపహరణ కేసులో ఐదు సంవత్సరాల జైలుశిక్ష, మూడు వేలు జరిమానా విధించారు. అదనంగా బాధితురాలికి ఐదు లక్షల పరిహారం మంజూరు చేశారు.

# ఎల్ బి కళాశాలలో అండర్ 19 బాట్మెంటన్ సెలెక్షన్

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ ఎల్ బి కళాశాలలో జరిగిన అండర్ 19 ఇయర్స్ ఎస్ జీ ఎఫ్ ఐ బాట్మెంటన్ సెలెక్షన్, టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి. హెచ్.రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్, రవీందర్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు రమణ రెడ్డి, మధుకర్ రావు, రఘు వెందర్ రెడ్డి, డాక్టర్ సదానందం, ఎ వి వి జూనియర్ కాలేజీ పీడీ డాక్టర్ బరుపాటి గోపి, వరంగల్ జూనియర్ కాలేజీ పీడీ ఎం.రమణ, ఎల్ బి కాలేజీ పి డి ఎడ్లా రాజు లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్తంభించిన జనజీవనం

రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు వరద నీటితో ప్రవహిస్తున్న తంగళ్ల పల్లి వాగు -కొందుర్గు నుంచి నవాబుపేటకు రాకపోకలు బంద్ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ. నారాయణరెడ్డి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎమ్మెల్యేలు టి ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్ లు



రంగారెడ్డి జిల్లా, ( లోకల్ గైడ్) : రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీటితో వాగులు వంకలు, చెరువులు వరద నీటి తో నిండిపోయి ఏరులై పారుతున్నాయి. వరద ఉధృతి పెరగడంతో గండిపేట ( ఉస్మాన్ సాగర్ ) జలాశయం నిండుకుండలా మారడంతో అధికారులు పది గేట్లు, హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. షాద్ న గర్ నియోజకవర్గంలోని కొందర్గు నుంచి నవాబుపేట వెళ్లే మార్గంలోని ఎంకిర్యాల వాగు వరద నీటితో ప్రవహిస్తుండటంతో రాకపోకలను స్తంభించాయి. అదేవిధంగా అయ్యవారిపల్లి వాగు వరద ఉధృతితో ప్రవహిస్తుండడంతో చించోడ్ నుంచి అయ్యవారిపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. తుమ్మలపల్లి నుంచి లచ్చంపేట్, లాలాపేట్ నుంచి ఉమెంత్యాల, గుర్రంపల్లి నుంచి రావిరాల్, ఉత్తరాస్పల్లి నుంచి ముట్పూర్ గ్రామాలకు వెళ్లే ప్రాంతాల్లో వాగులు వరద నీటితో ప్రవహిస్తున్నాయి.. మాడుగుల మండలంలోని కలకొండ నుంచి విఠయి పల్లి వద్ద చెరువు నుంచి రోడ్డుపై వరద నీరు ఉప్పంగి ప్రవహిస్తుంది. అదేవిధంగా సుద్ధపల్లి వాగు వరద నీటితో నిండి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరం ఏర్పడింది. ఇక కొత్తూరు బైపాస్ వద్ద అండర్ పాస్ వేలో వరద నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పాత మార్గంలోనే మళ్లించారు. శంషాబాద్ మండల నానాజీ పూర్ వద్ద చెరువు నీరు అలుగుపై నుంచి ప్రవహిస్తుంది. ఇంకా జిల్లా పరిధిలోని అనేక ప్రాంతాల్లో వరద వరద ముంపు ఏర్పడింది. మోంథా తుపాన్ ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. ఇక ఏకదాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు సైతం అవసరమైతే తప్ప బయటకి వెళ్లరాదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి సూచించారు. ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, షాద్ గర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి లు అధికారులను ఆదేశించారు. పోలీసు, హైడ్రా, జిహెచ్ఎంసి, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో పాటు మాన్ సూన్ టీం బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతుళ్లు..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్ధం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్ అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్..కాలేజీల్లో చదువులు ముగిస్తారు. అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరిచండం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేవంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్ధమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.



# చీరకట్టులో గిలిగింతలు పెడుతున్న సిమ్రాన్ చౌదరి!

కాస్త సమయం దొరికితే చాలు సోషల్ మీడియాలో అలా వాలిపోతూ తమ అందమైన ఫోటోలతో అభిమానులకు మంచి అందాల బిందు వడ్డిస్తున్నారు గ్లామర్ బ్యూటీస్. ఒక్కొక్కసారి చీరకట్టులో చాలా సాంప్రదాయంగా కనిపించే వీరు.. మరొకసారి చిట్టిపొట్టి దుస్తులు వేస్తూ గ్లామర్ తో ఆకట్టుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది సినిమాలలో అవకాశాల కోసం ఇలా పాపులారిటీ దక్కించుకోవడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. సోషల్ మీడియాలో ఎవరికైతే ఎక్కువ ఫాలోవర్స్ ఉంటారో వారికే దర్శక నిర్మాతలు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అని ఇటీవల టాలీవుడ్ స్టార్ హీరో, యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అందుకే ఇప్పుడు చాలామంది సెలబ్రిటీలు ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారా అనే అభిప్రాయాలు కూడా నెటిజన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి. అలా ఎప్పుడూ తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే సిమ్రాన్ చౌదరి కూడా మరొకసారి ఆడియన్స్ ను అలరించడానికి వచ్చేసింది. తాజాగా చీరకట్టులో కనిపించి అబ్బురపరిచింది. వైట్ కలర్ బ్లౌజ్.. ఆపోజిట్ బ్లూ కలర్ సారీ ధరించిన ఈమె వర్షాకాలపు అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలను షేర్ చేసింది. ప్రకృతి మధ్య లేడిలా ఫోటోలకు ఫోజులిచ్చింది. నడుము వయ్యారాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.తెలంగాణ, హైదరాబాదులో పుట్టి పెరిగిన సిమ్రాన్ చౌదరి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేసింది. హైదరాబాదులోనే సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుండి డిగ్రీ పట్టా అందుకున్న ఈమె.. మోడల్గా తన కెరీర్ ను ప్రారంభించింది. అయితే 2014లోనే తెలుగు చిత్రం 'హమ్ తుమ్' అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. ఆ తర్వాత తొలిసారి 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్ ను సొంతం చేసుకుంది. అలాగే మిస్ టాలెంటెడ్ టాలీవుడ్, మిస్ హైదరాబాద్ టైటిల్స్ ని కూడా సొంతం చేసుకుంది. 2018లో వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' అనే సినిమాతో వెలుగులోకి వచ్చిన ఈమె.. 2020లో బాంబాత్ అనే సినిమాలో మాయా పాత్ర పోషించింది. అలా తనిఖీ, పాగల్, ఆ ఒక్కటి అడక్కు అంటూ పలు చిత్రాలు చేసింది సిమ్రాన్ చౌదరి. చివరిగా అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించిన 'లవ్ మీ' అనే సినిమాలో హీరోయిన్గా నటించింది ఈ సినిమా గత ఏడాది 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# రెడ్ డ్రెస్ లో యువత మనసు దోచుకుంటున్న కాత్యాయిని!



' లిటిల్ హార్ట్స్: నో టచింగ్.. ఓన్లీ హార్ట్ టచింగ్' అనే ట్యాగ్ లైన్ తో 2025 సెప్టెంబర్ 5న థియేటర్లలో చిన్న సినిమాగా విడుదల అయింది. రొమాంటిక్ కామెడీ సినిమాగా వచ్చిన ఈ చిత్రానికి ఈటీవీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఆదిత్య హాసన్ నిర్మించారు. సాయి మార్తాండ్ దర్శకత్వంలో మౌళి తనూజ్, శివాని నాగారం, రాజీవ్ కనకాల, అనిత చౌదరి, ఎస్ ఎస్ కాంచీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. చిన్న సినిమాగా వచ్చి ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. అక్టోబర్ 1 నుండి ఈటీవీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ సినిమాలో కాత్యాయిని పాత్ర పోషించి, తన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది శివాని నాగారం. అదృష్టం తలుపు తడితే ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోవచ్చు అనడానికి ఈమె కూడా ఒక చక్కటి ఉదాహరణ అని చెప్పవచ్చు. 2024లో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ అనే సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె మొదటి సినిమాతోనే గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఊహించిన పాపులారిటీ రాలేదనే చెప్పాలి. ఇక ఇప్పుడు లిటిల్ హార్ట్స్ సినిమాతో కాత్యాయిని పాత్ర పోషించి భారీ క్రేజ్ దక్కించుకుంది అని చెప్పవచ్చు. ఇందులో తన అద్భుతమైన నటనతో అందరి హృదయాలను దోచుకుంది. అంతేకాదు కుర్రకారు క్రష్ గా కూడా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం హే భగవాన్ అనే సినిమాలో అవకాశం అందుకుంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మరొకవైపు సోషల్ మీడియాలో తన క్రేజ్ పెంపొందించుకోవడానికి పలు రకాల ఫోటోలు షేర్ చేస్తోంది. అందులో భాగంగానే రెడ్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె అందులో ఘాటు మిర్చిలా అందాలతో ఆకట్టుకుంది. తాజాగా ఈ రెడ్ కలర్ ఫ్రాక్ శివాని నాగారం మేని ఛాయను మరింత పెంచేసింది అని చెప్పవచ్చు. ఈమెను ఇలా చూసేసరికి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తమ అభిమాన బ్యూటీ రోజుకు మరింత అందంగా మారిపోతుంది అంటూ కామెంట్ చేస్తున్నారు. శివాని నాగారం లిటిల్ హార్ట్స్ సినిమాలోని పాత్ర తనకు మంచి పేరు అందించింది అని తన ఇన్స్టాగ్రామ్ ప్రొఫైల్ ని కూడా కాత్యాయినిగా పెట్టుకుంటానంటూ తెలిపింది ..అంతే కాదు ఇకపై స్క్రీన్ నేమ్ కూడా ఇదే అంటూ చెప్పిన ఈమె.. మరి వచ్చే సినిమాకు ఇదే పేరును కొనసాగిస్తుందా లేక శివాని పేరుగా కంటిన్యూ అవుతుందా అన్నది తెలియాల్సి ఉంది. శివాని నాగారం 1998 ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్లో జన్మించింది. ఈమె నటి మాత్రమే కాదు గాయని కూడా.. 2024 లో వచ్చిన ఆరంభం అనే సినిమాలో పాట పాడి మంచి పేరు దక్కించుకుంది . ఏది ఏమైనా చేసింది తక్కువ సినిమాలే అయినా ఈ తెలుగమ్మాయికి అవకాశాలు వరుసగా రావాలి అని అభిమానులు కోరుకుంటున్నారు.





# షార్ట్ ఫ్రాక్ లో కృతి అందాలు..

ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా పెరిగిపోయింది.. అందుకే ఎవరికైనా పాపులారిటీ లభించాలి అంటే ఈ సోషల్ మీడియాను ఎక్కువగా సాధనంగా ఉపయోగించుకుంటున్నారు. అటు హీరోయిన్స్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్లామర్ వలకబోస్తూ రోజుకొక ఫోటో షేర్ చేస్తూ అభిమానులలో.. ఫాలోవర్స్ లో ఎక్కడలేని పాపులారిటీ దక్కించుకుంటున్నారు. ముఖ్యంగా ఇంట్లో జరిగే విషయం మొదలుకొని తమ వ్యక్తిగత జీవితంలో జరిగే విషయాల వరకు అలాగే సినిమా షూటింగ్లకు సంబంధించిన ఇలా ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటున్నారు.ఒకప్పుడు హీరోయిన్స్ ని కలవాలి అంటే ఎంతో కష్టం అయ్యేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిన తర్వాత వారితో నేరుగా మెసేజ్లు చేస్తున్నారు. మాట్లాడుతున్నారు కూడా.. అలా సోషల్ మీడియా అందరికీ అందుబాటులోకి వచ్చేసింది.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ని పెంచుకొని సినిమాలలో అవకాశాలు కూడా అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రముఖ హీరోయిన్స్ ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో బిజీబిజీగా గడిపేసి ఇప్పుడు అవకాశాల కోసం మళ్లీ సోషల్ మీడియాను వాడుకుంటున్నారు. అలాంటి వారిలో కృతి శెట్టి కూడా ఒకరు అని చెప్పవచ్చు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా వచ్చిన ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైంది కృతి శెట్టి. మొదటి సినిమాతోనే 100 కోట్లకు క్లబ్లో చేరిపోయిన ఈ ముద్దుగుమ్మ.. ఈ సినిమా తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు అంటూ వరుసగా హ్యాట్రిక్ విజయాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమా తరువాత వరుసగా ఆఫర్లు తలుపు తట్టాయి. కానీ ఏ చిత్రం కూడా ఈమెకు విజయాన్ని అందించలేదు. అలా ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్ , మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే అంటూ పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా ఆకట్టుకోలేదు. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా గ్లామర్ షో చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా మినీ ఫ్రాక్ ధరించిన ఈమె అందులో తన అందాలను చూపిస్తూ అబ్బురపరిచింది. థిక్ గ్రీన్ కలర్ ప్రింటెడ్ మినీ ఫ్రాక్ ధరించిన ఈమె తన అందాలతో మేని ఛాయ తో అందరిని ఫిదా చేసేసింది. మొత్తానికి అయితే కృతి శెట్టి తన అందాలతో మరొకసారి అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిందని చెప్పవచ్చు. ఇక అమ్మడి అందానికి అభిమానులే కాదు నెటిజన్స్ కూడా ఫిదా అవుతూ పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. కృతి శెట్టి ప్రస్తుతం ప్రదీప్ రంగనాథనాన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. అలాగే వా వాతియార్, పెద్ది, జెనీ, ఖలీఫా వంటి చిత్రాలలో కూడా నటిస్తోంది ఇందులో పెద్ది, ఖలీఫా వచ్చే ఏడాది విడుదల కాబోతున్నాయి. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ పైనే ఉన్నాయి. మరి ఈ సినిమా అయినా ఈమెకు సక్సెస్ అందిస్తుందేమో చూడాలి. ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించారు.







# కిల్లింగ్ లుక్స్ తో పాయల్ హొయలు!



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన ఈమె డిసెంబర్ 5 1992న ఢిల్లీలో జన్మించింది.ఎక్కువగా తెలుగు పంజాబీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పాయల్ రాజ్ పుత్ తొలిసారి టీవీ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అలా 2010లో సప్నోన్ సే భరే నైనా అనే సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని ప్రారంభించిన ఈమె.. ఆ తర్వాత ఆఖిర్ బహు భీ తో భేటీ హై, మహా కుంభ్: ఏక్ రహస్య, ఏక్ కహానీ వంటి షోలలో కూడా కనిపించి సందడి చేసింది. తొలిసారి 2017లో చన్నా మెరేయా పంజాబీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఉత్తమ తొలి నటిగా ఫిలింఫేర్ పంజాబీ అవార్డును దక్కించుకుంది. ఆ తర్వాత 2018లో వీరే కి వెడ్డింగ్ తో హిందీ రంగ ప్రవేశం చేసింది. తర్వాత 2018లో ఆర్ఎక్స్ 100 అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఉత్తమ నటన కనబరిచి ఉత్తమ మహిళ డెబ్యూ విభాగంలో సైమా అవార్డును దక్కించుకుంది. ఈ చిత్రాల తర్వాత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు ఆర్డిఎక్స్ లవ్ , సీత, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిధి, తీస్ మార్ ఖాన్, గిన్నా, మాయా పేటిక వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2023లో వచ్చిన మంగళవారం సినిమాతో మరో సంచలనం సృష్టించింది. ఇందులో తొలిసారి డెవిల్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకుంది. అటు విలన్ గానే కాకుండా ఇటు హారర్ బ్యాక్ డ్రాప్ లో కూడా సినిమాలు చేసి అందరిని అలరించింది. అలా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు బుల్లితెరపై పలు సీరియల్స్ లో వెబ్ సిరీస్ లలో నటించి మెప్పించింది. ఇక అంతేకాదు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది పాయల్ రాజ్ పుత్.. ఇందులో గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె కిల్లింగ్ లుక్స్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. తాజాగా పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పాయల్ సినిమాల విషయానికి వస్తే.. వెంకటలక్ష్మి అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మొత్తం ఆరు భాషల్లో విడుదల కాబోతున్నట్లు సమాచారం.. ప్రముఖ దర్శకుడు ముని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది ఆరంభంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు సరైన అప్డేట్ లేదనే చెప్పాలి.



## సంపాదకీయం

# మరిన్ని ప్రాంతాలకు 'సర్'

### (విశ్లేషణ)

బిహార్‌లో మూడు నెలలపాటు కొనసాగి, వివాదాలకు తావిచ్చి చివరకు సర్వోన్నత న్యాయస్థానం జోక్యం కూడా తప్పనిసరైన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కొత్తగా 12 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నవంబర్ 4 నుంచి ప్రారంభం కాబోతోంది. నెల రోజుల్లో ఇది పూర్తవుతుంది. ఇందులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలున్నాయి. ఎన్నికలు జరగబోయే మరో రాష్ట్రం అస్సాంను దీన్లోంచి మినహాయించారు.బిహార్ వరకూ చూస్తే 'సర్' పూర్తయ్యాక నికరంగా 47 లక్షల మంది ఓటు హక్కు కోల్పోయారు. ఇందుకు దారితీసిన కారణాలేమిటో ఎన్నికల సంఘం(ఈసీ) ఇంతవరకూ చెప్పలేదు. వారంతా 'విదేశీయులా', వలసపోయినవారా, మరణించినవారా అన్న వివరాలు ఇంత వరకూ ఇవ్వలేదు. సుప్రీంకోర్టులో సాగుతున్న విచారణ సందర్భంలోనైనా ఇవి వెల్లడవుతాయో లేదో తెలియదు. సరిగ్గా ఆ విచారణ జరగబోతున్న రోజే కొత్తగా 'సర్' మొదలుకానుండటం గమనార్హం.ఈసారి నిర్వహించనున్న 'సర్'లో ఈసీ స్వల్పంగా మార్పులు చేసింది. దీని ప్రకారం తొలి దశలో ఓటర్ల ఇళ్లకు పోయి ఎన్యూమరేషన్ ఫామ్‌లు అందిస్తారు. ఓటర్ గుర్తింపు కార్డు నంబర్‌తో సహా వాటిని నింపి వెనక్కిచ్చాక క్రితంసారి... అంటే 2002-04 మధ్య కాలంలో నిర్వహించిన 'సర్'లో వారి పేరుందో లేదో చూస్తారు. లేనిపక్షంలో తల్లిదండ్రులు లేదా బంధువుల గుర్తింపు నంబర్లు నింపాల్సి ఉంటుంది.అది లేనట్టయితే 11 పత్రాల్లో ఏదో ఒకటి దాఖలు చేయాల్సి ఉంటుంది. ఏదీ ఇవ్వలేకపోతే ముసాయిదా జాబితాలో వారి పేరుండదు. అలాగే తీసుకున్న ఎన్యూమరేషన్ ఫామ్ వెనక్కివ్వనివారి గురించి ఆరా తీస్తారు. కారణం తెలుసుకుంటారు. వీరందరి పేర్లూ తొలగించిన ముసాయిదాను స్థానిక సంస్థల కార్యాలయాల్లో ఉంచుతారు. తొలగించిన కారణాలు కూడా పొందుపరుస్తారు.తాజా ప్రకటన కోసం నిర్వహించిన మీడియా సమావేశంలో స్వాతంత్ర్యానంతరం ఇంతవరకూ 8 దఫాలు 'సర్' చేపట్టామని, ఇది తొమ్మిదవదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. పేరు వరకూ అది నిజమే కావొచ్చు. కానీ వాటికీ, ఇప్పుడు చేపడుతున్న 'సర్'కూ పోలికే లేదు. అప్పుడు ఓటర్ల పేరు నమోదు చేసుకోవటమే తప్ప ఫామ్ పూర్తి చేసి ఇవ్వాలని కోరలేదు. వారినుంచి ఎలాంటి పత్రాలూ లేదా పౌరసత్వ ధ్రువీకరణ పత్రం అడగలేదు.చుట్టుపక్కలవారు అతని స్థానికతపై లేదా పౌరసత్వంపై సందేహాలు వ్యక్తం చేసిన సందర్భంలో మాత్రమే అటువంటివి కోరేవారు. ఫామ్ పూర్తి చేసి వెనక్కిస్తేనే పేరు నమోదు చేస్తామనటం వల్ల అక్షరాస్యత అంతంతమాత్రంగా ఉండే అట్టడుగు వర్గాల ప్రజలకూ, దివ్యాంగులకూ, వృద్ధులకూ, రోగులకూ అది సమస్యా త్మకం కావొచ్చు. క్రితంసారి పేరులేనట్టయితే అందుకు కారణాలు తెల్పాలి. తల్లిదండ్రులు లేదా బంధువులు అప్పట్లో నమోదు చేసుకునివుంటే వారి ఓటర్ నంబర్ తెల్పాలి.లేనిపక్షంలో వారి పేరు జాబితాకు ఎక్కదు. ఈ దశలో రాజకీయ పక్షాలు ఏ మేరకు శ్రద్ధ తీసుకుంటాయో, సాయపడతాయో లేదో తెలియదు. బీఎల్ఓలతోపాటు వలంటీర్లు ఇందుకు తోడ్పడతారని చెప్పటం కాస్త ఊరట. కానీ ఇన్ని రకాల నిబంధనల చట్రంలో... జరుగుతున్నది ఓటర్ల నమోదు ప్రక్రియా లేక తొలగింపు ప్రక్రియా అనే సందేహం తలెత్తే అవకాశం లేదా? బిహార్‌లో 'సర్' అమలైనప్పుడున్న నిబంధనలు చాలావరకూ ఇప్పుడు మారాయి. అప్పట్లో పలు నిబంధనలపై తలెత్తిన గందరగోళంపై స్పష్టత రాకుండానే ఆ ప్రక్రియ ముగిసింది. ఇప్పుడు వచ్చిన నిబంధనలపై కూడా అనేక సందేహాలుంటాయి. ఇక పౌరస త్వాన్ని ధ్రువీకరించేందుకు ఈసీకి వున్న అర్హతపై సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించాల్సే ఉంది. ఈ దశలో మళ్లీ అనేకులు న్యాయస్థానం తలుపు తట్టే అవకాశం లేకపోలేదు. ఈసీ తన స్థాయిలోనే సందేహ నివృత్తి చేస్తే వేరు. కానీ నిరుడు మేలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపైనా, ఈవీఎంల విశ్వసనీయతపైనా వైఎస్సార్ కాంగ్రెస్ దాఖలు చేసిన ఫిర్యాదులపై ఇంతవరకూ నిమ్మకు నీరెత్తినట్టున్న ఈసీ నుంచి అలాంటిది ఆశించగలమా?

# హస్తినపై కృత్రిమ వాన

**విమానం మేఘాల్లోకి రసాయన మిశ్రమాన్ని వెదజల్లుతున్న దృశ్యం**

**వాయు కాలుష్య భూతానికి వర్షాలతో చెక్ పెట్టాలని యోచన**

**పలు చోట్ల పూర్తయిన ట్రయల్స్**



న్యూఢిల్లీ: దేశరాజధానిగా మాత్రమే కాదు కాలుష్య రాజధానిగానూ మారిన ఢిల్లీలో వాయు కాలుష్య భూతాన్ని తరిమికొట్టాలని రేఖా గుప్తా సారథ్యంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమైంది. అనుకున్నదే తడవుగా మేఘాలను చల్లబరిచి వర్షింపజేసే రసాయనాలను చల్లే విమానాలను రంగంలోకి దింపింది. ఐఐటీ-కాన్పూర్ సహకారం, సమన్వయంతో మంగళవారం రాజధానిలో మేఘావృత గగనతలంలో మేఘమథన క్రతువుకు శ్రీకారం చుట్టింది.మరికొన్ని రోజులపాటు ఈ విమానాలు రసాయనాలను వెదజల్లే ప్రక్రియ కొనసాగుతుందని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మన్జీందర్ సింగ్ సిర్సా వెల్లడించారు. వర్షించని మేఘాల నుంచి చినుకులు కురిసేలా చేసే ఈ ప్రక్రియను సాధారణంగా క్లౌడ్-సీడింగ్ అంటారు. అయితే ఇది వాయుకాలుష్యానికి తాత్కాలిక ఉపశమనంగా పనిచేస్తుందని, ఖరీదైన ఈ ప్రక్రియను శాశ్వత పరిష్కారంగా భావించకూడదని పలువురు పర్యావరణవేత్తలు పెదవి విరుస్తున్నారు.

కాన్పూర్ నుంచి ఢిల్లీకి..

ఢిల్లీ స్థానిక ప్రాంతాలను కృత్రిమ వర్షాలతో తడిసి ముద్దచేసేందుకు ప్రత్యేక విమానాలు మంగళవారం కాన్పూర్ నుంచి బయల్దేరాయి. ఢిల్లీలోని బురారీ, నార్త్ కరోల్ బాగ్, మయూర్ విహార్ వంటి ప్రాంతాల మీది మేఘాలపై ఈ విమానాలు సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ మిశ్రమాలను చల్లాయి. దీంతో మేఘాలు చల్లబడి అందులోని తేమ చినుకులుగా మారి వర్షిస్తుంది. "దాదాపు 20 శాతం తేమ ఉన్న మేఘాలను కృత్రిమ వర్షాల కోసం ఎంపికచేశాం. సెస్నా రకం విమానం ఒక్కోటి 2-2.5 కేజీల బరువైన రసాయన మిశ్రమాన్ని వేర్వేరు చోట్ల వెదజల్లింది. దాదాపు 8 ప్రాంతాల్లో క్లౌడ్-సీడింగ్‌ను చేపట్టాం. సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ ప్రభావానికి గురైన మేఘాలు కనిష్టంగా 15 నిమిషాల నుంచి గరిష్టంగా 4 గంటల్లోపు వర్షిస్తాయి. గాలులు ఉత్తర దిక్కుగా వీస్తున్నాయని ఢిల్లీ దిశగా వచ్చే మేఘాలనే లక్ష్యంగా చేసుకుని ట్రయల్స్ చేపడుతున్నాం. మరికొద్దిరోజుల్లో కనీసం 10 సార్లు ట్రయల్స్ చేస్తాం. ట్రయల్స్ విజయశాతం ఎక్కువగా ఉంటే ఫిబ్రవరిలో శాశ్వత ప్రాతిపదికన ఈ మేఘమథన కార్యక్రమం కొనసాగిస్తాం. నగరాల్లో భారీ వాయు కాలుష్యానికి చెక్ పెట్టేందుకు దేశంలోనే ఇదొక ముందడుగు అవుతుంది " అని మంత్రి మన్జీందర్ వ్యాఖ్యానించారు.

# మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లకు 'సుప్రీం' ఊరట

### ఉమ్మడి ఏపీలో 1,200 మంది ఉద్యోగాలు సేఫ్

**కారుణ్య నియామకాలను సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం**

**హైకోర్టు తీర్పును కొట్టేసిన జస్టిస్ అరవింద్‌కుమార్ ధర్మాసనం**




ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన కోర్టు

న్యూఢిల్లీ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో కారుణ్య నియామకాల కింద తిరిగి విధుల్లోకి తీసుకున్న 1,200 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు (ఎంపీహెచ్‌ఏ- పురుషులు) సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వీరి నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పక్కనపెట్టింది. జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ అంజారియాలతో కూడిన ధర్మాసనం, ఈ ఉద్యోగులను సర్వీసులో కొనసాగించేందుకు అనుమతిస్తూ మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

**ఏళ్ల తరబడి న్యాయ పోరాటం**

2003లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 2,300 ఎంపీహెచ్‌ఏ (పురుష) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందుకు ఇంటర్మీడియట్ ం డిప్లొమాను అర్హతగా నిర్ణయించింది. ఆ తర్వాత అర్హతను పదో తరగతి ం డిప్లొమాగా మార్చడంతో వివాదం మొదలైంది. ఈ అంశం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా.. 2012లో పదో తరగతి ం డిప్లొమా అర్హతనే ఖరారు చేస్తూ సుప్రీంకోర్టు తుది తీర్పునిచ్చింది. దీంతో అప్పటికే ఇంటర్ ం డిప్లొమా అర్హతతో ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న సుమారు 1,200 మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది.

**ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన కోర్టు**

ఉద్యోగాలు కోల్పోయిన 1,200 మంది ఏళ్లపా టు అందించిన సేవలను పరిగణనలోకి తీసు కున్న ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం, మానవతా దృక్పథంతో 2013లో వారిని కాంట్రాక్ట్ పద్ధతిలో కారుణ్య నియామకాల కింద తిరిగి విధుల్లోకి తీసుకుంది. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించగా, తెలంగాణ హైకోర్టు ఆ నియామకాలను రద్దు చేసింది. దీనిపై ఉద్యోగులు, ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. విచారణ సందర్భంగా 2003 నాటి నియామకాలతో సంబంధం లేకుండా, పూర్తిగా కారుణ్య కారణాల ఆధారంగానే 2013లో వీరిని తిరిగి నియమించామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఇది పూర్తిగా ప్రభుత్వ స్వతంత్ర నిర్ణయమని అంగీకరించింది. ఈ నేపథ్యంలో, 2013 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. 1,200 మంది ఎంపీహెచ్‌ఏల ఉద్యోగాలను కొనసాగించాలని స్పష్టం చేసింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు శేఖర్ నాఫ్డే, మాధవి దివాన్, శ్రీరామ్ భాస్కర్ గౌతమ్ వాదనలు వినిపించారు.

# భారత్ కీలుబోమ్మగా ఆఫ్ఘనిస్తాన్..

# 50 రెట్ల తీవ్రతతో ప్రతి దాడి: పాక్ మంత్రి

ఇస్లామాబాద్: తుర్కియే వేదికగా ఆఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ మధ్య జరిగిన దీర్ఘకాలిక శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్.. ఆఫ్ఘనిస్థాన్‌పై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. ఆఫ్ఘనిస్థాన్ నాయకత్వం భారత్ కీలు బొమ్మగా మారిపోయిందంటూ విమర్శలు చేశారు. అలాగే, ఇస్లామాబాద్‌పై దాడి జరిగితే దానికి 50 రెట్ల తీవ్రతతో ప్రతిదాడి జరుగుతుంది అంటూ తీవ్రంగా హెచ్చరించారు.పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ జియో న్యూస్‌తో మాట్లాడుతూ..'ఆఫ్ఘనిస్థాన్ నాయకత్వం ఢిల్లీకి ఒక సాధనంగా వ్యవహరిస్తోంది. భారత్ చేతిలో కీలు బొమ్మగా మారిపోయింది. భారత్ చెప్పిన విధంగా కాబూల్ ప్రజలు తీగలను లాగుతూ, తోలుబొమ్మ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. భారత్ పశ్చిమ సరిహద్దులో ఓటమికి పరిహారం చెల్లించడానికి ఆఫ్ఘనిస్థాన్‌ను ఉపయోగిస్తోంది. భారత్ కారణంగానే పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య చర్చలు విఫలమయాయి. కాబూల్ పవర్ బ్రోకర్లు భారత్ ప్రభావంతో చర్చలను దెబ్బతీశారు. పాకిస్తాన్‌తో భారత్ తక్కువ తీవ్రత గల యుద్ధంలో పాల్గొనాలని అనుకుంటోంది. దీన్ని సాధించడానికి కాబూల్‌ను పాక్‌పై ఉపయోగిస్తున్నారు. పాకిస్తాన్‌లో ఉగ్రవాదానికి కాబూల్ కారణం అనడంలో ఎటువంటి సందేహం లేదు అంటూ వ్యాఖ్యలు చేశారు.

**చర్చలు విఫలమైతే యుద్ధమే!**

ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు విఫలమైతే ప్రత్యక్ష సంఘర్షణ తప్ప మాకు మరే ఆప్షన్ లేదని ఖవాజా అసిఫ్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇక, ప్రస్తుత పరిస్థితుల్లో రెండు దేశాల మధ్య మాటల యుద్ధం.. మరో యుద్ధాన్ని భరించలేని ప్రపంచానికి ఆందోళనకరంగా మారింది. పాక్, ఆఫ్ఘన్ ప్రతినిధులు ఇప్పటికీ టర్కీలోనే ఉన్నప్పటికీ, నాలుగో దఫా చర్చలపై ఎటువంటి సమాచారం



లేదు. దీంతో, జరుగుతుందా?

అనే టెన్షన్ నెలకొంది.మరోవైపు.. ఆఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమైనట్టు ఇరు దేశాల అధికార మీడియాలు మంగళవారం మధ్యాహ్నం ప్రకటించాయి. ఈ ప్రతిష్టంభనకు మీరంటే మీరే కారణమని ఇరు దేశాలూ ఆరోపణలు చేసుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆఫ్ఘన్ బృందం నిర్మాణాత్మక చర్చలకు అన్ని ప్రయత్నాలు చేసిందని తెలిపింది. దీనిపై పాక్ స్పందిస్తూ ఆఫ్ఘన్లు.. మొండివైఖరి, ఉదాసీనత ధోరణి చూపారని ఆరోపించింది.

తదుపరి చర్చలు ఆఫ్ఘన్ సానుకూల వైఖరిపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. ఒకవేళ నిజంగా ఈ చర్చలు విఫలమైతే భారత్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారవచ్చు. ఎందుకంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం, భారత్‌లో దాడులకు నిధులు సమకూర్చడం, శిక్షణ సహా ఇతర రకాలుగా పాక్ సైన్యం మద్దతు ఇస్తోందని న్యూఢిల్లీ నిరంతరం ఆరోపిస్తూ వస్తోంది.

**భారత్, ఆఫ్ఘన్ సంబంధాలు**

అక్టోబరు మొదటి వారంలో మొదటిసారి తాలిబన్ మంత్రి భారత్ పర్యటనకు విచ్చేశారు. దీంతో నాలుగేళ్ల తర్వాత ఆఫ్ఘన్, భారత్ మధ్య దౌత్య సంబంధాలు పునరుద్ధరణకు మార్గం సుగమం అయ్యింది. విదేశాంగ మంతి అమిర్ ఖాన్ ముత్తఖీ నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించి ఎస్ జైశంకర్‌తో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా నాలుగేళ్ల అనంతరం కాబూల్‌లోని టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి ఎంబసీగా మార్చాలని నిర్ణయించారు. అలాగే, పహల్గామ్‌లో ఉగ్రదాడిని ముత్తఖీ తీవ్రంగా ఖండించారు. అంతేకాదు, భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలకు తమ భూభాగాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com
గురువారం - 30 - అక్టోబర్ - 2025

# కీలక ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో.. భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసకెళ్లనున్న ఎల్‌వీఎం 3 రాకెట్..!



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-3ని నింగిలోకి పంపనున్నది. ఇండియన్ నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఎల్‌వీఎం 3 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని నవంబర్ 2న నింగిలోకి మోసుకెళ్లనున్నది. ఏపీలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టనున్నది. ఈ ఉపగ్రహాన్ని జీశాట్ 7ఆర్ అని పిలుస్తుంటారు. ఇది శాటిలైట్‌ను పూర్తిగా భారత సైన్యం అవసరాల కోసం తయారు చేసిన మల్టీ బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్. దీని బరువు దాదాపు 4,400 కిలోల వరకు ఉంటుంది. ఇస్రో తొలిసారిగా భారీ బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టనుండడం విశేషం. ఈ శాటిలైట్ భారత భూభాగంతో పాటు సముద్ర జలాల్లోనూ సేవలందిస్తుందని ఇస్రో తెలిపింది. ఈ శాటిలైట్ 2013లో ప్రయోగించిన జీశాట్ 7 రుక్మిణి స్థానంలో సేవలు అందించబోతున్నది. అడ్వాన్స్‌డ్ పేలోడ్స్‌తో తయారు చేసిన ఈ శాటిలైట్ హిందూ మహాసముద్రంతో పాటు కీలక ప్రాంతాల్లో నేవీ కార్యకలాపాలు కొనసాగించే సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. వాయిస్, డేటా, వీడియో లింక్‌ల కోసం సీ, ఎక్స్‌టెండెడ్ సీ, క్యూ-బ్యాండ్స్‌లో కమ్యూనికేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయి. సైనిక అవసరాలతో పాటు మారుమూల ప్రాంతాల్లోని పౌర ఏజెన్సీలకు సైతం మెరుగైన డిజిటల్ సేవలు అందించడంలో జీశాట్ 7ఆర్ ఉపయోగపడనున్నది. ఈ ఉపగ్రహాన్ని రాకెట్‌తో అనుసంధానించి.. ఈ నెల 26న లాంచ్ ప్యాడ్‌పైకి తరలించినట్లు ఇస్రో పేర్కొంది. చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా మూసుకెళ్లిన ఎల్‌వీఎం 2 రాకెట్‌కు ఇదో ఐదో మిషన్ కానున్నది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది చివరలో ఇస్రో మరో భారీ శాటిలైట్ ప్రయోగం చేపట్టనున్నది. యూఎస్‌కు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ తయారు చేసిన 6.5 టన్నుల బరువున్న బ్లూబర్డ్-6 శాటిలైట్‌ను సైతం ఇదే ఎల్‌వీఎం 3 రాకెట్ నింగిలోకి మూసుకెళ్లనున్నది. ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు.

# జీడిపప్పుతో పాలను ఇలా తయారు చేసి రోజూ తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



జీడిపప్పును మనం తరచూ తింటూనే ఉంటాం. వీటిని తీపి పదార్థాల తయారీలో వాడుతారు. మసాలా వంటకాల్లోనూ జీడిపప్పును వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రంగు, రుచి వస్తాయి. జీడిపప్పును నేరుగా లేదా వేయించుకుని కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. అయితే ఈ పప్పును తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. కనుక రోజూ ఈ పప్పును గుప్పెడు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అయితే జీడిపప్పును నేరుగా కాకుండా వీటితో పాలను తయారు చేసి కూడా తీసుకోవచ్చు. జీడిపప్పు పాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. జీడిపప్పు పాలను రోజూ ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీడిపప్పును రోజూ నేరుగా తినలేమని అనుకునేవారు వీటితో పాలను తయారు చేసి రోజూ తాగితే ఎంతో లాభం ఉంటుందని అంటున్నారు.

## హైబీపీ ఉన్నవారికి..

జీడిపప్పుల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక జీడిపప్పు పాలను రోజూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీడిపప్పులో మెగ్నిషియం, పొటాషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, కాపర్, విటమిన్ కె, క్యాల్షియం, విటమిన్ డి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## కంటి ఆరోగ్యానికి..

జీడిపప్పులో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటిలోని రెటీనాను రక్షిస్తాయి. దీని వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. జీడిపప్పు పాలలో కాపర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. జీడిపప్పు పాలలో జింక్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. జీడిపప్పు పాలలో అధికంగా ఉండే ఐరన్, కాపర్ ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది.

## ఇలా తయారు చేయాలి..

ఇక జీడిపప్పు పాలను ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. బయట మార్కెట్‌లో లభించే జీడిపప్పు పాలను తాగాల్సిన పనిలేదు. జీడిపప్పు పాలను తయారు చేసేందుకు గాను 1 కప్పు జీడిపప్పు, 4 కప్పుల నీళ్లు, పప్పును నానబెట్టేందుకు మరి కొన్ని నీళ్లు, చిటికెడు సముద్రపు ఉప్పు, ఒక టీస్పూన్ తేనె (రుచి కోసం) తీసుకోవాలి. ముందుగా జీడిపప్పును నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. లేదా కనీసం 4 గంటలపాటు అయినా నానబెట్టాలి. తరువాత వాటిని తీసి 4 కప్పుల నీళ్లను పోసి అందులోనే ఉప్పు, తేనె వేసి కలిపి ఆ మిశ్రమాన్ని బ్లెండర్‌లో వేసి మెత్తగా పట్టుకోవాలి. దీంతో క్రీమ్ లాంటి మెత్తని పేస్ట్ లా ఉండే పాలు రెడీ అవుతాయి. అవసరం అనుకుంటే ఇంకొన్ని నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా జీడిపప్పు పాలను తయారు చేసి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ పాలను తాగవచ్చు. ఈ పాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం సేవిస్తే ఎంతో ఫలితం ఉంటుంది. ఇలా జీడిపప్పు పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మళ్లీ పెరిగిన బంగారం ధర



గత మూడు రోజులుగా కొండదిగుతూ వస్తున్న బంగారం ధరలు .. ఇవాళ స్వల్పంగా పెరిగాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో తులంపై గరిష్ఠంగా రూ.700 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల ధర రూ.760 పెరిగి రూ.1,21,580కి చేరింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.700 పెరిగి రూ.1,11,450గా నమోదైంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,730గా, 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.1,11,600గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. కాగా, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల దిగువకు పడిపోవడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గిన విషయం తెలిసిందే. మంగళవారం దేశీయంగా తులం బంగారంపై ఏకంగా రూ.4వేలు తగ్గింది. గత రెండు రోజుల్లో గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 200 డాలర్లకు పైగా తగ్గడంతో 3,887 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా పసిడి ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

## 880 మెట్రిక్ టన్నులకు..

ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దగ్గరున్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నులకు చేరాయి. గడిచిన ఏడాది కాలంలో 25.45 మెట్రిక్ టన్నులు పెరిగినట్టు మంగళవారం 2025 ఏప్రిల్-సెప్టెంబర్ విదేశీ మారకపు నిల్వల నిర్వహణపై విడుదలైన ఆర్బీఐ అర్ధ వార్షిక నివేదిక తెలియజేసింది. గత ఏడాది సెప్టెంబర్ ఆఖర్లో ఆర్బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నులుగా ఉన్న పసిడి నిల్వలు.. ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి 880.18 మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇందులో 575.82 మెట్రిక్ టన్నులు దేశీయంగానే ఉండగా, మిగతా వాటిని విదేశాల్లో ఆర్బీఐ నిల్వ చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 290.37 మెట్రిక్ టన్నులుండగా, 13.99 మెట్రిక్ టన్నులు గోల్డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. ఈ సెప్టెంబర్ 30 నాటికి ఆర్బీఐ ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 13.92 శాతంగా ఉన్నది.

# శతక్కొట్టిన స్టీవ్ స్మిత్.. యాషెస్ సిరీస్‌కు ముందు ఇంగ్లండ్‌కు వార్నింగ్



యాషెస్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సింహ గర్జన చేశాడు. షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో భాగంగా క్వీన్స్‌లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సెంచరీతో సత్తా చాటాడు. న్యూ సౌత్ వేల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న స్మిత్.. 158 బంతుల్లో 16 ఫోర్లు, సిక్సర్ సాయంతో మూడంకెల మార్కును చేరాడు. ఈ సెంచరీతో యాషెస్ తొలి టెస్ట్‌కు అందుకు ముందు ప్రత్యర్థి ఇంగ్లండ్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ మెసేజ్ పంపాడు. ఐదు మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ పెర్త్ వేదికగా నవంబర్ 21 నుంచి ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో స్మిత్ ఆసీస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్‌గా లేకపోవడంతో క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పింది. తొలి టెస్ట్ కోసం ఆసీస్ జట్టును ప్రకటించాల్సి ఉంది. 2018లో సాండ్‌పేపర్ వివాదం తర్వాత స్మిత్ కెప్టెన్సీ కోల్పోయాడు. అప్పటి నుంచి వైస్ కెప్టెన్‌గా కొనసాగుతూ ఆరు టెస్టుల్లో తాత్కాలిక నాయకత్వం వహించాడు. సాధారణ ఆటగాడిగా కంటే కెప్టెన్‌గా స్మిత్ బ్యాటింగ్ రికార్డు అద్భుతంగా ఉంది. సాధారణ ఆటగాడిగా అతని సగటు 49.9గా ఉంటే, కెప్టెన్‌గా అది 68.98గా ఉంది. మ్యాచ్ విషయానికొస్తే.. క్వీన్స్‌లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న న్యూ సౌత్ వేల్స్ రెండో రోజు మూడో సెషన్ సమయానికి 2 వికెట్ల నష్టానికి 303 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్‌తో పాటు కర్టిస్ ప్యాటర్సన్ (112) సెంచరీ పూర్తి చేసుకొని బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నారు. న్యూ సౌత్ వేల్స్‌కే ఆడే ఆసీస్ యువ ఓపెనర్ సామ్ కొన్‌స్టాస్ 10 పరుగులకే ఔటై నిరాశపరిచాడు.

# విటమిన్ సి వల్ల అసలు మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..? రోజుకు ఎంత అవసరం..?




మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాల్లో విటమిన్ సి కూడా ఒకటి. దీని వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అందరికీ తెలుసు. అయితే కేవలం ఇదే కాదు, ఇంకా అనేక రకాల పనులకు కూడా మనకు విటమిన్ సి అవసరం అవుతుంది. విటమిన్ సి మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. ఇది కణజాలాలకు మరమ్మత్తులు చేస్తుంది. కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎంజైమ్‌ల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారేలా చేస్తుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా విటమిన్ సి మనకు ఎన్నో రకాలుగా ఉపయోగం పడుతుంది. ఇది నీటిలో కరిగే విటమిన్. కనుక శరీరం ఈ విటమిన్‌ను నిల్వ ఉంచుకోలేదు. కాబట్టి ఈ విటమిన్‌ను మనం రోజూ తప్పనిసరిగా శరీరానికి అందించాల్సి ఉంటుంది.

## విటమిన్ సి లోపం ఉంటే..

విటమిన్ సి లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. సాధారణంగా విటమిన్ సి ని మనం రోజూ మనుకు తెలియకుండానే తీసుకుంటాం. ఇది అనేక ఆహారాల్లో ఉంటుంది. కనుక విటమిన్ సి లోపం రాదు. కానీ కొందరు రోజూ ఆహారం తింటారు. అలాంటి వారితోపాటు మహిళల్లో విటమిన్ సి లోపం వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. శరీర మానసిక స్థితిలో సైతం మార్పులు వస్తాయి. బరువు తగ్గుతారు. కీళ్లు, కండరాల నొప్పులు ఉంటాయి. సులభంగా గాయాలు అవుతుంటాయి. పుండ్లు త్వరగా మానవు. దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది. జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. జుట్టు చివర్లు చిట్లిపోతాయి. చర్మం పొడిబారి కాంతిహీనంగా కనిపిస్తుంది. ఇలా విటమిన్ సి లోపం ఉన్నవారిలో పలు లక్షణాలు కనిపిస్తాయి.

## రోజుకు ఎంత కావాలి..?

విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకుంటే హైబీపీ తగ్గుతుంది. మూత్ర విసర్జన సాఫీగా అవుతుంది. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త నాళాల గోడలపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. మన శరీరం మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను సరిగ్గా శోషించుకోవాలంటే విటమిన్ సి అవసరం అవుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే విటమిన్ సి అవసరం అవుతుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ విటమిన్ సి పనిచేస్తుంది. ఇక విటమిన్ సి మనకు వయస్సును బట్టి నిర్దిష్టమైన మోతాదులో రోజూ అవసరం అవుతుంది. సాధారణంగా విటమిన్ సి 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారికి అయితే రోజుకు 40 నుంచి 60 మిల్లీగ్రాములు అవసరం అవుతుంది. అదే 18 ఏళ్లకు పైబడిన వారికి అయితే రోజుకు 90 మిల్లీగ్రాములు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రోజుకు 120 మిల్లీగ్రాముల విటమిన్ సి అవసరం అవుతుంది.

## వేటిని తినాలి..?

విటమిన్ సి మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. ఇది మనం రోజూ తినే కూరగాయలు, ఆకుకూరల్లో అధికంగా ఉంటుంది. అలాగే సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా తినవచ్చు. నారింజ పండ్లు, నిమ్మ, ఉసిరి, గ్రేప్ ఫ్రూట్, ద్రాక్ష, కివి పండ్లు, క్యాప్సికం, టమాటా, వెల్లుల్లి, పైనాపిల్, బొప్పాయి, పచ్చి బఠానీలు, అరటి పండ్లు, యాపిల్, కొత్తిమీర, పుదీనా, క్యాబేజీ, బ్రోకలీ, కాలిఫ్లవర్ వంటి పండ్లు, కూరగాయలను అధికంగా తింటుంటే విటమిన్ సి ని పొందవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

# కాంట్రాక్టర్ నుంచి శ్రేయస్ దాకా.. మైదానంలో తీవ్రంగా గాయపడిన క్రికెటర్లు వీరే..!







క్రికెటర్లు ఒకేలాంటి మైదానంలో గాయపడటం సహజమే. ఎన్ని జాగ్రత్తలు తీసుకు రకంగా దెబ్బలు తగులుతూనే ఉంటాయి. కొన్ని సార్లు చిన్న దెబ్బలతో బయటపడినా, మరికొన్ని సార్లు వాటి తీవ్రత అధికంగా ఉంటుంది. గాయాల వల్ల కొందరి కెరీర్‌లు అర్ధంతరంగా ముగియగా.. దురదృష్టకర ఘటనల్లో పలువురు ప్రాణాలు సైతం కోల్పోయారు. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచ్‌లో టీమిండియా ఆటగాడు శ్రేయస్ అయ్యర్ ఫీల్డింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. స్ప్లీన్‌లో లేసరేషన్ గాయం కావడంతో అతను కొన్ని రోజులు ఐసీయూలో ఉన్నాడు. మొదట్లో శ్రేయస్ గాయం ఆందోళన చెందాల్సింది కాదని అంతా అనుకున్నారు. అయితే రోజుల గడిచే కొద్దీ దాని తీవ్రత బయటపడింది. శ్రేయస్‌కు పక్కటెముకల్లో రక్తస్రావం జరిగి, పరిస్థితి సీరియస్‌గా ఉందని డాక్లరు? తెలిపారు. దీంతో క్రికెట్ ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఎలాంటి చెడు వార్త వినాల్సి వస్తుందోనని భారత్ క్రికెట్ అభిమానులు ఆందోళన పడ్డారు. అయితే అత్యుత్తమ చికిత్స అందడం వల్ల శ్రేయస్ త్వరగానే కోలుకొని సేఫ్ జోన్‌లో పడ్డాడు. శ్రేయస్ ఉదంతం తర్వాత మైదానంలో తీవ్ర గాయాలపాలైన క్రికెటర్లపై చర్చ మొదలైంది. ఈ ప్రస్తావన రాగానే ముందుగా గుర్తొచ్చే పేరు ఫిలిప్ హ్యూస్. మంచి భవిష్యత్తు ఉండిన ఈ ఆస్ట్రేలియా యువ బ్యాటర్, 2014లో తలకు బౌన్సర్ తగిలి, రెండు రోజుల అనంతరం మృత్యువాత పడ్డాడు. మైదానంలో తగిలిన గాయం కారణంగా ప్రాణాలు కోల్పోయిన మరో క్రికెటర్ రామన్ లాంబా. ఈ టీమిండియా ఆటగాడు 1998లో ఢాకాలో జరిగిన ఓ మ్యాచ్‌లో షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా, బంతి తలపై బలంగా తాకింది. మెదడులో రక్తం గడ్డ కట్టడంతో లాంబా మూడు రోజులు మృత్యువుతో పోరాడి ప్రాణాలు కోల్పోయాడు. క్రికెట్ చరిత్రలో ఇటీవలికాలంలో జరిగిన రెండు దురదృష్టకర ఘటనల ఇవి. మైదానంలో తీవ్రంగా గాయపడి అర్ధంతరంగా కెరీర్‌లు ముగించిన ఆటగాళ్ల విషయానికొస్తే.. ఈ జాబితా చాలా పెద్దదిగా ఉంది. నారీ కాంట్రాక్టర్ మొదలుకొని శ్రేయస్ అయ్యర్ దాకా ఈ జాబితాలో చాలా మంది స్టార్ క్రికెటర్లు ఉన్నారు. 1962లో వెస్టిండీస్ బౌలర్ చార్లీ గ్రిఫిత్ వేసిన బౌన్సర్ తలపై బలంగా తాకడంతో భారత ఆటగాడు నారీ కాంట్రాక్టర్ కెరీర్ అర్ధంతరంగా ముగిసింది. 2000 సంవత్సరంలో టీమిండియా ఆటగాడు సబా కరీం అనిల్ కుంబ్లే బౌలింగ్‌లో వికెట్‌కీపింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ ఉదంతంలో కరీం కుడి కంటిని కోల్పోయేవాడు. అదృష్టం కొద్దీ చూపు దక్కించుకున్నా, అతని కెరీర్ అక్కడితో ముగిసింది. 2012లో సౌతాఫ్రికా వికెట్ కీపర్ మార్క్ బౌచర్ కంటికి తీవ్ర రక్తస్రావ గాయమైంది. దీంతో అతను తక్షణమే ఆటకు వీడ్కోలు పలికాడు. బౌచర్ మరో క్యాచ్ కానీ స్టంపింగ్ కానీ చేసుంటే, ప్రపంచంలో 1000 డిస్మిసల్స్‌లో భాగమైన తొలి వికెట్ కీపర్‌గా చరిత్రకెక్కేవాడు. 2014లో ఇంగ్లండ్ ప్రామిసింగ్ క్రికెటర్ క్రెయిగ్ కీస్వెట్టర్ బ్యాటింగ్ చేస్తుండగా, బంతి గ్రిల్ లోపటి నుంచి దూసుకొచ్చి ముక్కుపై, కంటిపై తీవ్ర గాయాలు చేసింది. ఈ ఉదంతం తర్వాత అతను 27 ఏళ్ల వయసులోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇలాంటి దురదృష్టకర ఘటనలు మైదానంలో చాలానే జరిగాయి. వాటిలో ఇవి కొన్ని మాత్రమే. మైదానం వెలుపల జరిగిన ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన క్రికెటర్ల విషయానికొస్తే.. ముందుగా గుర్తొచ్చే పేరు రిషబ్ పంత్. 2022లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. పంత్ తిరిగి క్రికెట్ ఆడతాడని ఎవరూ ఊహించలేదు. ఈ ప్రమాదంలో అతని కాలు తీసేసినంత పని అయ్యింది. అయినా అతను దృఢ సంకల్పంతో గాయాన్ని అధిగమించి తిరిగి జాతీయ జట్టులోకి వచ్చాడు. మునుపటి తరమా ప్రదర్శనలతో సత్తా చాటాడు.

## ఒంటి కన్నుతో దేశాన్ని నడిపించిన పటౌడీ

1961లో ఇంగ్లండ్‌లో జరిగిన కారు ప్రమాదంలో భారత దిగ్గజ క్రికెటర్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడి ఓ కంటిని కోల్పోయాడు. ఆతర్వాత అతను ఒంటి కన్నుతో భారత క్రికెట్ జట్టును విజయవంతంగా ముందుండి నడిపించాడు. 21 ఏళ్ల వయసులో భారత జట్టు కెప్టెన్‌గా నియమితుడైన పటౌడీ.. అప్పట్లో టెస్ట్ క్రికెట్లో అత్యంత చిన్న వయసు గత కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు.

లోకల్ గైడ్ తెలంగాణ
బుధవారం -29- అక్టోబర్,- 2025

# అగ్రవర్ణాల దోపిడీ పాలన అంతం కావాలంటే ఆర్ ఎల్ డి లో చేరండి

మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ "సామాజిక చైతన్య రథయాత్ర" వరంగల్ కు చేరుకుంది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలం లో బీసీల చైతన్యం పెల్లుబికి వచ్చింది అని అగ్ర వర్ణాల దోపిడీ పాలనను అంతం మొందించాలంటే ఈ వర్గాల ప్రజలు ఎస్సీ, ఎస్టి లతో జత కట్టి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ వర్గాల సంక్షేమ విషయం లో బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ దొందు దొందే, అదొక పద్ధతి లో దొరల పాలన అయితే కాంగ్రెస్ ది ఇంకొక పద్ధతి లో దోపిడీ విధానం అన్నారు. సమిష్టి గా ఇద్దరు తెలంగాణ ను దోచుకుని తిన్న వాళ్లే అని అన్నారు. 420 ఎలక్షన్ హామీలను ఇచ్చి అధికారాన్ని చేబీకించుకున్న కాంగ్రెస్ చేసింది ఏంటో చేయంది ఏంటో, శ్వేత పత్రం ద్వారా ప్రజల ముందు ఉండాలి అని అన్నారు. మన స్థానిక బీసీ మహిళా మంత్రి కొండా సురేఖ పట్ల సీఎం వ్యవహార శైలిని ఆమె కుమార్తె నే స్వయం గా ఎండగట్టారు. ఈ పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బీసీ లకు ముఖ్యంగా బహిరంగ క్షమాపణ చెప్పాలి అని ఆర్.ఎల్.డి డిమాండ్ చేస్తోంది అన్నారు. స్వయంగా కొండ సురేఖ గారే చెప్పినట్లు గా ఈ మంత్రి వర్గం లో ఉన్న కమిషన్లకు కక్కుర్తి పడుతున్న మంత్రులను సీఎం తక్షణమే కాబినెట్ నుంచి తొలగించాలి అని అన్నారు. లేకపోతే వీరి బర్తరఫ్ కు ఆర్.ఎల్.డి గవర్నర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తుందని,సదా ఇంటెలిజెన్స్ నిఘా వర్గాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నటువంటి రేవంత్ రెడ్డికి ఎవరు అవినీతి మంత్రులో తెలియక పోతే, మమ్మల్ని చర్చలకు ఆహ్వానిస్తే ఆర్.ఎల్.డి స్వయం గా ఆ పేర్లను ఆధారాల తో సహా అందిస్తుందని అన్నారు, అమరుల ఆత్మ బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణను ఎస్సీ, ఎస్టీ, బీసీలు సామాజిక తెలంగాణ గా మార్చవలసిన చారిత్రక అవసరం ఉంది అన్నారు. బి సి వర్గాలు ఇతర పార్టీలలో సీట్లు సాధించలేక పోతే ఆర్.ఎల్.డి వీరికి 80% సీట్లు కేటాయించడానికి సిద్ధంగా ఉందని, రాజకీయాల పట్ల ఏవగింపు ఉన్న సమర్థులైన యువత రాజకీయాలలోకి రావాలి, సామాజిక తెలంగాణను ఏలుకోవాలి అని అన్నారు. యువత సాధికారత కోసం ఆర్ఎల్డి తరుపున జాబ్ మేళా లను నిర్వహిస్తున్నామని, టీ.ఆర్. ఎల్.డి ఆధ్వర్యం లో నేషనల్ స్కిల్ మంత్రి ఆర్.ఎల్.డి పార్టీ జాతీయ అధ్యక్షులు జయంత్ సింగ్ సహకారం తో వరంగల్, ఖమ్మం, నల్గొండ, జిల్లాలలో ప్రతీ మూడు నెలలకు ఒక సారి జాబ్ మేళాలు నిర్వహించి యువతకి శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. టీ.ఆర్.ఎల్.డి పార్టీకి చెందిన 'లక్ష్యం' యూట్యూబ్ చానెల్ ద్వారా ఈ జాబ్ మేళాల వివరాలన్నీ యువత తెలుసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు టి.ఆర్.ఎల్.డి నాయకులు, అధికార ప్రతినిధి బీరప్ప, మల్లేష్, రిషబ్ జైన్, ప్రధాన కార్యదర్శి నరసింహరావు, సుధాకర్, కొమ్ము ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమావేశం చరిత్రాత్మక విజయం

ఆర్గనైజ్డ్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్

నాయకత్వంలో: రాజేష్ కుమార్ అగర్వాల్, చైర్మన్





హైదరాబాద్ అక్టోబర్ 29 :(లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ జీకి మద్దతుగా రాజేష్ కుమార్ అగర్వాల్ నేతృత్వంలోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ – లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ బ్యానర్‌పై ఈ రోజు ఒక గొప్ప చారిత్రాత్మక సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, శ్రీధర్ బాబు , పిసిసి నాయకులు, సంఘం అధ్యక్షులు సమాజంలోని అన్ని వర్గాల ప్రతినిధులు అపూర్వమైన సమావేశాన్ని చూసారు.సభా ప్రాంగణం ఉత్సాహం, ఐక్యత, కాంగ్రెస్ కుటుంబ బలంతో నిండిపోయింది. మంత్రులు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అనిల్ కుమార్ యాదవ్ ఎంపీ, హర్కర వేణుగోపాలరావు (సలహాదారు, తెలంగాణా ప్రభుత్వం), పి. విశ్వనాథన్ జీ (అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి తెలంగాణ ఇంచార్జి) ఈ కార్యక్రమంలో పాల్గొని, నవీన్ యాదవ్ జీకి మద్దతుగా ఇంత పెద్ద మరియు క్రమశిక్షణతో కూడిన సమావేశాన్ని నిర్వహించినందుకు రాజేష్ కుమార్ అగర్వాల్ నాయకత్వాన్ని అభినందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం డైనమిక్ ముఖ్యమంత్రి ఎరేవంత్ రెడ్డి , తెలంగాణ అంతటా న్యాయం, సమానత్వం పురోగతి కోసం ప్రతి వర్గాల సంక్షేమానికి అంకితమయ్యారు."కాంగ్రెస్ ప్రతి సంఘంతో – ప్రతి అవసరంలో, ప్రతి సమస్యలో రాష్ట్రంలోని ప్రతి మూలలో" అని వారు హామీ ఇచ్చారు.అన్ని భాషా సామాజిక వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, కాంగ్రెస్ కుటుంబం యొక్క నిజమైన ఐక్యతను మరోసారి చూపించనున్నారు

# గెలుపే ముందున్న లక్ష్యం.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జూబ్లీహిల్స్ లో భారీ వర్షంలో సైతం ఎన్నికల ప్రచారం..

కాంగ్రెస్ గెలుపు ఖాయం అంటున్న ఎమ్మెల్యే



హైదరాబాద్ అక్టోబర్ 29 : (లోకల్ గైడ్ ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిలిచింది.. గెలుపు దిశగా ముందడుగు వేస్తుంది.. కాంగ్రెస్ గెలుపు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కొత్త మలుపు.. అంటున్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. రాజధాని నగరంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఒకవైపు భారీ వర్షాలు తుఫాన్ ను లెక్క చేయకుండా ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ తనదైన ముద్ర వేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లను కలిసి వారి సమస్యలను విన్నారు. పండ్ల అమ్మకం దారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇలా అన్ని వర్గాలను కలుస్తూ, వారి సమస్యలను వింటూ ప్రచారంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించడం విశేషం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా బూత్ నెంబర్ 246లో ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి కాంగ్రెస్కు భారీ స్పందన ఉందని, కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు..



# నవీన్ గెలుపు కోసం కృషి చేయండి



హైదరాబాద్ అక్టోబర్ 29 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ డిలాక్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి .. తెలంగాణ మైనార్టీ గురుకుల చైర్మన్ ఫహీం కురేషి .. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం ..ఎమ్మెల్సీ అజారుద్దీన్ .. జహీరాబాద్ ఎమ్మెల్యే ఉజ్వల్ రెడ్డి . మెదక్ నర్సాపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజిరెడ్డి .. కార్పొరేటర్ ఫారాజ్ .. ఇతర మైనార్టీ నాయకులు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..పెద్ద ఎత్తున హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు..వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు గడచిన పదేళ్లలో ఎదురైన అన్యాయాలను గుర్తుచేస్తూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు..ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. స్థానిక ప్రజలు కూడా విస్తృతంగా హాజరై నాయకులను ఆత్మీయంగా ఆహ్వానించారు..

## బీసీల హక్కుల పరిరక్షణ కోసం ముందుంటా సగర ప్రతిభా పురస్కారాల ఉత్సవంలో మంత్రి వాకిటి




హైదరాబాద్, అక్టోబర్ 29:( లోకల్ గైడ్ ప్రతినిధి) బీసీల హక్కుల పరిరక్షణ కోసం తాను ముందుంటానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్ర భారతిలో నిర్వహించిన సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనాదిగా అనగదొక్కబడిన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా చేయూతని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. చారిత్రక కట్టడాలలో శ్రమను ధార పోసిన సగరులు నిర్మాణరంగ కార్మికులుగా మిగిలిపోయారని, బ్రతుకులు బాగుపడాలంటే సగరులను బిసి–డి నుంచి ఏలోకి మార్చాల్సింది అనివార్యమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమగ్ర సర్వే నిర్వహించి సగరులను డీలో నుంచి ఏలోకి మార్చేందుకు రాష్ట్ర




ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రయత్నిస్తానని అన్నారు. కోకాపేటలో గత ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల ఆత్మగౌరవ భవన స్థలాన్ని యాజమాన్యపు హక్కును కుల సంఘానికి కల్పిస్తూ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రివర్యులు, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కులాల వారీగా కాకుండా బీసీలుగా అందరూ కలిసి ఉండి ఉద్యమం చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్ల శాతంలో ఎంతో తేడా ఉందని, తెలంగాణలో ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు జెండాలను, పార్టీలను పక్కకు పెట్టి ఒకే ఎజెండాతో ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సగరుల జీవనస్థితి గతులను దృష్టిలో పెట్టుకొని బి. సి డి గ్రూప్ నుండి ఏ గ్రూప్ కు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో జరిగే ఉద్యమానికి తమ వంతు సహాయ సహకారాలు అందచేస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన తరగతులకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, సగరులకు కోకాపేటలో ఇచ్చిన స్థలంలో సగర విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ నిర్మాణం చేయాలని వారు సూచించారు. ఈ నిర్మాణానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామని వారు స్పష్టం చేశారు. విద్యతోనే ఏదైనా సాధించగలం కాబట్టి చిన్నారులు విద్యలో ప్రతిభవంతులుగా రాణించడం, ఇందుకు తల్లిదండ్రులు సహకరించడం గొప్ప విషయమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మారుమూల గ్రామం నుండి హైదరాబాద్ వరకు, విద్యా రంగాల్లో మరియు ఇతర రంగాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో 90 శాతానికి పైగా మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన సుమారు 270 మంది విద్యార్థులకు సన్మానించి, ఆర్థిక ప్రోత్సాహం అందించి వారిని అభినందించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు ముత్యాల హరికిషన్ సగర, సత్యం సగర, మారుతి సగర, కుమారస్వామి సగర, ఆర్.బి.ఆంజనేయులు సగర, సతీష్ సగర, రవి సగర, స్రవంతి సగర, సురేష్ సగర, మహేందర్ సగర పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన -ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్



హైదరాబాద్ అక్టోబర్ 29 : ( లోకల్ గైడ్ ప్రతినిధి):మియాపూర్ 108 డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, కరివేద వెంకటేశ్వర రావుతో కలిసి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సమావేశం, ప్రజా సంక్షేమం పట్ల దృఢమైన కట్టుబాటుతో కూడిన నాయకత్వం, దృష్టి ప్రేరణాత్మక క్షణంగా నిలిచింది. సమావేశంలో, అమీర్‌పేట్ మైత్రి వనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు విగ్రహ ప్రతిష్ట, నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు ప్రాతినిధ్యం కల్పించాలన్న అంశాలపై చర్చ జరిగింది.అదే సందర్భంలో, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తూ, పార్టీ నేతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మంత్రులు,తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు, వేం నరేంద్ర రెడ్డి , ఎంపీ. అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ , కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేశ్, చలసాని వెంకటేశ్వరావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి,మువ్వ సత్యనారాయణ,కమ్మ సంఘం ప్రతినిధులు బొడ్డు రవిశంకర్,ప్రసాద్,కలగరా శ్రీను,కండెపనేని రత్నాకర్ వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు మరియు ప్రముఖ సామాజిక నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా ఎస్. విజయ్ కుమార్ రెడ్డి చారిత్రాత్మక విజయం






హైదరాబాద్, అక్టోబర్ 29: (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రెస్ క్లబ్ హైదరాబాద్ చరిత్రలో ఎన్నడూ లేని అత్యధిక మెజార్టీతో విజయం సాధించి కొత్త రికార్డును నెలకొల్పారు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి. మొత్తం 570 ఓట్ల మెజార్టీతో ప్రెసిడెంట్ పదవిని గెలుచుకుని చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాసారు. ఫ్రెండ్స్ ప్యానెల్‌కు విజయ ఘంటాలు మోగించడంలో ఆయన అత్యంత కీలక పాత్ర పోషించారు. ప్రజల మధ్య మంచి గుర్తింపు, పాత్రికేయుల అభ్యున్నతికి కృషి చేసిన తీరు ఈ భారీ గెలుపుకు కారణమైందని పాత్రికేయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సాక్షి పత్రిక తెలంగాణ న్యూస్ నెట్వర్క్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న ఎస్.విజయ్ కుమార్ రెడ్డి, పదవిలో ఉండగానే మీడియా సౌకర్యాలు, పాత్రికేయ సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయం ప్రెస్ క్లబ్‌కు కొత్త ఉత్సాహం, కొత్త దిశను అందిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# నవంబర్ 25 లోపు షట్టర్ల అద్దె కోసం టెండర్ ఫారం సమర్పించాలి... ఖమ్మం డెయిరీ ఉపసంచాలకులు రవికుమార్

ఖమ్మం : లోకల్ గైడ్:ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు గాను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోగా టెండర్ ఫారాలు సమర్పించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు కే. రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు నెలసరి అద్దె ప్రాతిపదికన కనిష్టంగా నెలకు 15 వేలు (18 శాతం జిఎస్టి తో కలిపి) చెల్లించుటకు ఆసక్తి గలవారు ఒక వేయి రూపాయలు చెల్లించి, టెండర్ ఫారాలు స్వీకరించి, పూరించిన టెండర్ ఫారాలను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోపు ఖమ్మం పాల కేంద్రం, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నందు సమర్పించాలని అన్నారు. కలెక్టరేట్ నందు నవంబర్ 25న సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు టెండర్లను అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో తెరవడం జరుగుతుందని, వివరాలకు 9121160585, 9959877109 నందు సంప్రదించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విరాహత్ అలీపై అసత్య ప్రచారం తగదు

## జర్నలిస్టుల హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నారు



హైదరాబాద్,అక్టోబర్ 29 లోకల్ గైడ్:జర్నలిస్టుల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ, మీడియా స్వేచ్ఛ మరియు మానవ హక్కుల రక్షణ కోసం మడమతిప్పని పోరాటం చేస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీపై జరుగుతున్న అసత్య ప్రచారం గర్హనీయమని చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్‌లు, కోశాధికారి అజం ఖాన్, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో విరాహత్ అలీ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి, తప్పుడు అర్థాల దిశగా మలచడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపు–ఓటములు సహజం. కానీ వాటిని వ్యక్తిగత ద్వేషంగా మలచడం జర్నలిస్టుల విలువలకు విరుద్ధం అని వారు స్పష్టం చేశారు.కొంతమంది ప్రత్యర్థి సంఘాల నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం విరాహత్ అలీపై దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ నిజాన్ని తెలిసిన జర్నలిస్టులు అటువంటి అసత్యాలను నమ్మరని మాకు పూర్తి విశ్వాసం ఉంది, అని వారు తెలిపారు.మూడు దశాబ్దాలుగా విరాహత్ అలీ వేలాలాది మంది జర్నలిస్టులకు అండగా నిలిచారని, పత్రికారంగం అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని వారు గుర్తుచేశారు. జర్నలిస్టుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణలో ఆయన పాత్ర విశేషమైనదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు."జర్నలిస్టు ఉద్యమాలతో పాటు అనేక ప్రజా ఉద్యమాల్లోనూ విరాహత్ అలీ చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఆయన నాయకత్వానికి రాష్ట్రవ్యాప్తంగా మీడియా పూర్తి మద్దతు ఉందని తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\